సూర్య
నేటి దినపత్రిక
17 వ వసంతంలోకి
వైయస్సార్ కడప జిల్లా | అన్నమయ్య జిల్లా
ఆదివారం 15 అక్టోబర్ 2023 : పేజీలు 9


## నేటి నుంచి దువ్వూరులో శవన్నరాత్రి ఉత్సవాలు

4లో





# జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వంలో కష్టపడి పనిచేసిన ప్రతిఒక్కరికి ఉన్నత పదవులు

### -ఉప ముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి

**కడప మేజర్ న్యూస్:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి న్యాయం జరుగుతుందని ఉన్నత పదవులు అందుతాయని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రివర్యులు ఎస్.బి. అంజాద్ భాష, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి లు సంయుక్తంగా పేర్కొన్నారు. శనివారం స్థానిక రవీంద్ర నగర్ లోని యూఎస్ మహల్ ఫంక్షన్ హాల్ నందు జిల్లా వక్ఫ్ బోర్డ్ చైర్మన్, వైస్ చైర్మన్, కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకార కార్యక్రమం పెద్ద ఎత్తున ఘనంగా జరిగింది. ఈ సందర్భంగా ష్ట ఉప ముఖ్యమంత్రి మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎస్ బి అంజద్ భాష మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో అన్ని సామాజిక వర్గాల వారికి, కష్టపడి పని చేసిన వారికి ఉన్నత పదవులు అందించి న్యాయం చేయడం జరుగుతోందని అన్నారు. గత ప్రభుత్వాలలో ఈ విధంగా అన్ని సామాజిక వర్గాల వారికి న్యాయం జరగలేదని ఈ సందర్భంగా అన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చిన నాటునుండి ఎంతో కష్టపడి ఇబ్బందులను సమస్యలను అధికమించి న్యాయం చేస్తూ పని చేశారని అభినందిస్తూ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గా పదవి రావడం ఎంతో సంతోషించ దగ్గ విషయమని అన్నారు. భవిష్యత్తులో కూడా ఇంత పెద్ద పదవిని పొందాలని ఆకాంక్షించారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సామాజిక వర్గానికి సమ న్యాయం చేస్తూ చెయ్యి పట్టి ముందుకు తీసుకెళుతున్నారని చెప్పారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరికి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి అన్నా, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి అన్నా, శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి అన్నా తన కెంతో అభిమానం అని ఎన్ని కష్టాలు వచ్చినా ఎన్ని నష్టాలు జరిగినా, ఆ కష్టాలను నష్టాలను ఓర్చుకుంటూ జగనన్నను నమ్ముకొని రాజకీయాల్లో నిలదొక్కోవడం

మిగతా 2లో





### కక్షసాధింపు చర్యల్లో భాగంగానే

# చంద్రబాబు అరెస్ట్

- ప్రజాస్వామ్య విలువలను హరిస్తున్న సీఎం జగన్
- వచ్చే ఎన్నికల్లో టిడిపి ప్రభంజనాన్ని ఆపలేరు
- మాజీ మంత్రి ఎన్.అమరనాథ్ రెడ్డి వెల్లడి

వివరాలు 2లో



# జాడలేని వర్షాలు..నిరాశలో రైతన్నలు

**రాజుపాళెంమేజర్ న్యూస్:** పంట సాగులో రైతులు కష్టాలు ఎదుర్కొంటున్నారు సకాలంలో వర్షాలు కురవకపోవడంతో రైతులు ఆందోళన చెందాల్సి వస్తోంది ప్రస్తుతం సాగైనా పంటలకు వర్షం వస్తే తప్ప వాటిని కాపాడుకోలేని పరిస్థితి ఎదురవుతుంది ఏడాదిలో ఒక పంటైన రైతులు చేతికి వస్తే తప్ప ఆ కుటుంబం మనుగడ సాగించలేని పరిస్థితి ఉంది ఈ తరుణంలో సాగిన పంటలకు వర్షం లేక రైతులకు ఎటు పాలుపోవడం లేదుఈ ఏడాది అరకొర వర్షాలతోనే పంటలు సాగు చేశారు ఖరీఫ్ లో సాగైనా పత్తి జొన్న మినుము పంటలకు వర్షం రాకపోవడంతో ఎండు దశకు చేరుతున్నాయి కొంతమంది రైతులు ఎలాగోలా సాగునీరు అందించేందుకు తిప్పలు పడుతున్నారు పంట సాగుచేసిన చాలామంది రైతులు వర్షం పైనే ఆధారపడి ఉన్నారు ఇప్పటికే ఈ పంట సాగుకు వేలాది రూపాయలు ఖర్చు చేశారు రాజుపాళెం మండలంలో ఎక్కువగా2157 వేల ఎకరాల్లో వినుము పంట సాగు అయింది ఇప్పటికే మూడు దఫాలుగా ఈ పంటపై పురుగు మందులు కూడా పిచికారి చేశారు అలాగే 963 ఎకరాల్లో జొన్న పంటను వేశారు ఈ పంటలు కూడా కత్తెర పురుగు దాడి చేయడంతో ఖరీదైన పురుగుమందుల్ని వాడాల్సి వచ్చింది. అయితే సమయానికి వర్షం కురవకపోవడంతో ఈ పంట కూడా ఎండుదశకు చేరుకుంటున్నాయి అలాగే 1623 ఎకరాల్లో సాగైనా

మిగతా 2లో



## కోడూరులో రైళ్లను యథాతథంగా నిలపాలి



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :**రైల్వే కోడూరులో రైళ్లను నిలుపుదల చేయాలని కోరుతూ భారతీయ జనతా పార్టీ కిషన్ మోర్చా హార్టికల్చర్ స్టేట్ కన్వీనర్ తోట శ్రీనివాసులు గుంటకల్ సౌత్ సెంట్రల్ రైల్వే డివిజనల్ రైల్వే మేనేజర్ డి ఆర్ యం మనీష్ అగర్వాల్ ని గురువారం గుంతకల్ డిఆర్ఎం ను ఆఫీసు నందు కలిసి దుశ్యాలవా కప్పి రైల్వే కోడూరు రైళ్లు నిలుపదల గురించి డి ఆర్ యం కు వినతి పత్రం అందజేశారు.ఈ సందర్భంగా ఆయనతో మాట్లాడుతూ కరోనా ముందు రైల్వే కోడూరులో దాదాపు అన్ని రైళ్లు ఆగేవి అని,ఇప్పుడు ఇవన్నీ ఆగడం లేదు, దయవుంచి అవన్ని ఆపాలని కోరారు. డిఆర్ఎం స్పందిస్తూ అతి తొందరలో రెండు ట్రైన్లు ఆపుతామని హామీ ఇచ్చారు. ఒకటి హరిప్రియ ఎక్స్ప్రెస్ రెండు చెన్నై ఎక్స్ప్రెస్ అలాగే రైల్వే అండర్ బ్రిడ్జి గురించి చర్చించారు .రైల్వే గేట్ అవుతల దాదాపు 20 పల్లెలు దాకా ఉన్నాయి. అందులో గవర్నమెంట్ జూనియర్ కాలేజీ డిగ్రీ కళాశాల ఉందని అన్నారు . విద్యార్థులు గేటు వేసినప్పుడు తీవ్ర అవస్థలు పడుతున్నారు . తీవ్రంగా ప్రమాదాలు జరుగుతున్నాయని వీటిని దృష్టిలో ఉంచుకొని యుద్ధ ప్రాతిపదికన రైల్వే అండర్ బ్రిడ్జి నిర్మించాలని తోట శ్రీనివాసులు కోరారు . ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్సి నాయకుడు గద్దె సుబ్రహ్మణ్యం ,పగడాల భాను ప్రకాష్ ,రూపేష్ సీనియర్ కార్యకర్త భాస్కర్, భవాని బిజెపి నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి సైకిల్ యాత్రకు మద్దతు



**కడప మేజర్ న్యూస్:**చంద్రబాబు అరెస్టుకు నిరసనగా టిడిపి రాష్ట్ర ఎస్సీ సెల్ అధ్యక్షులు ఎమ్మెస్ రాజు ఆధ్వర్యంలో శుక్రవారం ప్రారంభమైన సైకిల్ యాత్రకు కడప జిల్లా ఎస్సీ సెల్ అధ్యక్షులు గన్నెపాటి మల్లేష్, టిడిపి జిల్లా ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి టి రామాంజనేయులు, కడప జిల్లా టిడిపి ఎస్సీ సెల్ నాయకులు సంఘీభావం తెలిపారు, జిల్లా కేంద్రమైన అనంతపురంలోని డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి మంగళగిరి వరకు ఈ సైకిల్ యాత్ర సాగుతుందన్నారు, ప్రజాస్వామ్య పరిరక్షణ పేరుతో ప్రారంభమైన సైకిల్ యాత్ర ప్రారంభంలో పెద్ద ఎత్తున కడప జిల్లా నుంచి ఎస్సీ సెల్ ప్రతినిధులు పాల్గొన్నారు, ఈ సైకిల్ యాత్ర విజయవంతం కావాలని ఆకాంక్షించారు, చంద్రబాబు కోసం మేము సైతం అంటూ సైకిల్ యాత్రలో ముందుకు కదిలారు, తొందర్లో కడప జిల్లాలోకి సైకిల్ యాత్ర కొనసాగినప్పుడు కడప జిల్లాలోని టిడిపి ఎస్సీ సెల్ ప్రతినిధులంతా భారీ ఎత్తున సంఘీభావం తెలుపుతామని అన్నారు, ఈ కార్యక్రమంలో రాష్ట్ర ఎస్సీ సెల్ అధికార ప్రతినిధి గొడుగునూరు రాజశేఖర్, పెండ్లిమర్రి మండలం ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి దేవాంజనేయులు పాల్గొని సైకిల్ యాత్రకు సంఘీభావం తెలిపారు.

## రెండు పదవులకు న్యాయం చేయలేను

### -బిజెపి నాయకులు గడ్డం చెంగల్ రాజు



**రైల్వే కోడూరు మేజర్ న్యూస్ :** భారతీయ జనతా పార్టీ కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షులు కుమార్ స్వామి శుక్రవారం విడుదల చేసినటువంటి తమ కమిటీలో గడ్డం చంగల్‌రాజుకు రాష్ట్రకిసాన్ మోర్చా హార్టికల్చర్ సెల్ కన్వీనర్గా ప్రకటించారు.ఈ బాధ్యతకు నేను న్యాయము చేయలేను ,కనక ఈ బాధ్యత నుంచి నన్ను తొలగించవలసిందిగా కుమార స్వామి వారిని కోరారు. ఈ పదవి నాకు రావడానికి విశేషంగా కృషిచేసిన కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కుమార్ స్వామికి, రాజంపేట పార్లమెంటు జిల్లా అధ్యక్షులు శ్రీసాయి లోకేష్‌కి,రాష్ట్ర బిజెపి కార్యదర్శి నాగోతు రమేష్ నాయుడుకి, రాష్ట్ర సంఘటన మహామంత్రి మధుకర్‌కి ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. సమావేశంలో అసెంబ్లీ కన్వీనర్ గడ్డం చంగల్ రాజు, జిల్లా మాజీ ఉపాధ్యక్షుడు వాకచర్ల సుబ్బారావు, మండల కన్వీనర్ జోగినేని సుబ్బారావు మార్కెట్ యార్డ్ కమిటీ మాజీ చైర్మన్ జయప్రకాష్ వర్మ, రాష్ట్ర మాజీ కౌన్సిల్ నెంబర్ శంకర్ రాజు, మాజీ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఊటుకూరు చలపతి, గడికోట సోమశేఖర్, ఎలిసెట్టి సాంబ మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.

## సెయింట్ ఆంటోనీ పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు

**కలసపాడు మేజర్ న్యూస్ :** కలసపాడు మండలంలోని స్థానిక సెయింట్ ఆంటోనీ ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాలలో ముందస్తు దసరా సంబరాలు పాఠశాల ప్రిన్సిపల్ చిత్త ప్రభావతి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాఠశాల కస్పాండెంట్ చిత్తా, రాజశేఖర్ రెడ్డి హాజరయ్యారు. అనంతరం ఆయన దసరా పండుగ ప్రాముఖ్యత గురించి పిల్లలకు కులంకుషంగా తెలియజేశారు. ఈ దసరా పండుగ లో భాగంగా బొమ్మల కొలువును పాఠశాలలో ఏర్పాటుచేసి విద్యార్థిని విద్యార్థులకు చూపించి వారిని ఆనందింపజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చిత్తా, ప్రభావతి, పి ఈ టి లు , ప్రసాద్ రావు, కొమల మేరి, వినీత్, రమేష్, కృష్ణవేణి, ప్రీతి, విద్యార్థి విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.



# కక్షసాధింపు చర్యల్లో భాగంగానే చంద్రబాబు అరెస్ట్

**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ప్రజాస్వామ్య విలువలను ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్మోహన్ రెడ్డి కాలరాస్తున్నారని మాజీ మంత్రి,టిడిపి నాయకులు ఎన్.అమరనాథ్ రెడ్డి ఆరోపించారు.శనివారం అంగళ్లు ఘటనలో తమపై నమోదైన తప్పుడు కేసులకు బెయిల్ మంజూరు కావడంతో రాజంపేట ఎంపీ అభ్యర్థి గంట నరహరి,మదనపల్లి టిడిపి నియోజకవర్గ ఇంఛార్జ్ దొమ్మలపాటి రమేష్ తో కలిసి మదనపల్లి డీఎస్పి కార్యాలయానికి వెళ్లారు.అనంతరం బైపాస్ రోడ్డులోని టికేఎన్ ఎస్టేట్ నందు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎన్.అమరనాథ్ రెడ్డి మాట్లాడుతూ ఒక్క అవకాశం పేరుతో గద్దెనెక్కిన ముఖ్యమంత్రి జగన్ ప్రతిపక్ష పార్టీ నాయకులపై కక్షపూరిత ధోరణి వ్యవహరిస్తున్నారన్నారు.మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడును స్కిల్ డెవలప్మెంటులో అక్రమాలు జరిగాయని తప్పుడు కేసులు బనాయించి 35 రోజులుపాటు జైల్లోపెట్టి ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. ఒకమాజీ ముఖ్యమంత్రికే రక్షణలేదని,ఇక సామాన్యుల పరిస్థితి ఏమిటని ఆయన ప్రశ్నించారు.శాంతిభద్రతలు రాష్ట్రంలో పూర్తిగా కొరవడ్డాయనడానికి ఇవే సాక్ష్యాలన్నారు.అనంతరం గంటా నరహరి మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రంలో జరుగుతున్న పరిణామాలను ప్రజలు నిశితంగా పరిశీలిస్తున్నారన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి స్టేట్ మీడియా కో-ఆర్డినేటర్ శ్రీధర్ వర్మ,యువ నాయకులు దొమ్మలపాటి యశస్వి రాజ్,టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహణ కార్యదర్శి ఎస్.ఎం.ఫర్వీన్ తాజ్,టిడిపి రాజంపేట పార్లమెంటు అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,ఎస్.ఎం.రఫీ,ఎస్.ఏ.మస్తాన్, దేవరింటి శ్రీనివాసులు, తులసీదర్ నాయుడు,దొరస్వామి నాయుడు, మోడెం సిద్ధప్ప,రామిశెట్టి నీలకంఠ,మునిరత్నమయ్య, పసుపులేటి శ్రీనివాసులు,కాశీ శ్రీరామ్ వాల్మీకి,టిఎన్ఎస్ఎఫ్ ప్రభాకర్,చల్లా నరసింహులు,మల్లెం ప్రకాష్ నాయుడు,సుబ్రహ్మణ్యం రెడ్డి,తుమ్మగింజల వెంకటేష్ పాల్గొన్నారు.

## జాడలేని వర్షాలు..నిరాశలో రైతన్నలు

**(మొదటి పేజీ తరువాయి)**పత్తి పంట కూడా వర్షం లేకపోవడంతో పత్తి మొక్కల ఆకులు కూడా వాడగాలిపోతున్నాయి ఈ పంటలన్నీ వర్షం పైనే ఆధారపడి ఉండడంతో రైతులు చేసేది ఏమీ లేక దిక్కులు చూడాల్సిన పరిస్థితి ఏర్పడుతోంది ఇక రబీసాగు కూడా రైతులు సిద్ధంగా ఉన్నారు ఇప్పటికే రసాయనిక ఎరువులు విత్తుకొని విస్తారంగా శనగ పంట సాగు చేసేందుకు వర్షం కోసం ఎదురుచూస్తున్నారు గత ఏడాది రబీలో16,462 వేల ఎకరాల్లో శనగ పంట సాగు చేసి జిల్లాలోనే రెండో స్థానంలో రాజుపాళెంమండలం నిలిచింది ఈ పంట సాగు కూడా పదునైన వర్షం కురవాల్సి ఉంటుంది ఆ తర్వాతనే పంట సాగు చేసేందుకు అవకాశం ఏర్పడుతుంది ఏదేమైనా సాగైన పంటలు సాగు కావలసిన పంటలు వర్షం పైనే ఆధారపడి ఉన్నాయి.

## చంద్రబాబు ఆరోగ్యంపై ప్రభుత్వం శ్రద్ధచూపాలి



**మదనపల్లె,మేజర్ న్యూస్ :** ఏపీలోని యువతకు నైపుణ్య అభివృద్ధిలో శిక్షణ ఇప్పించి వారికి ఉద్యోగ,ఉపాధి అవకాశాలు కల్పించినందుకు నైపుణ్యాభివృద్ధి శిక్షణ సంస్థలో అక్రమాలు జరిగాయంటూ ప్రతిపక్ష నేత,మాజీ ముఖ్యమంత్రి,40 సంవత్సరాల రాజకీయ జీవితంలో ఎందరో రాజకీయ ప్రముఖులు,పారిశ్రామికవేత్తలతో కలసి తెలుగు రాష్ట్రాలలో అభివృద్ధిలో పరుగులు పెట్టించిన మేధావి చంద్రబాబును అరెస్ట్ చేయడం దుర్మార్గమని టీడీపీ బీసీ సెల్ రాష్ట్ర అధికార ప్రతినిధి గుత్తికొండ త్యాగరాజు ఆరోపించారు.ఈ సందర్భంగా శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ అవినీతి ఎరుగని చంద్రబాబుని సంబంధం లేని విషయాల్లో అక్రమ కేసులు బనాయించి 73 ఏళ్ల వయసులో జైల్లో ఉంచి ఇబ్బంది పెట్టడం అన్యాయమన్నారు.ఇది రాజకీయ కక్ష తప్ప మరొకటి కాదని ప్రజలు ఇలాంటివి హర్షించరని,చంద్రబాబు ప్రాణాలకు ఏదైనా అందుకు జగన్ ప్రభుత్వమే బాధ్యత వహించాలని హెచ్చరించారు.ధర్మానికి అధర్మానికి మధ్య జరిగే పోరాటంలో ధర్మానిదే విజయమని ఆయన వెల్లడించారు.ముఖ్యమంత్రి జగన్ ఇప్పటికైనా ఇలాంటి విధానాలు విడనాడి రాష్ట్ర అభివృద్ధిపై దృష్టి సారించాలని హితవు పలికారు.

## మృతుడి కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి యువ నాయకుడు

కలసపాడు మేజర్ న్యూస్: కలసపాడు మండలంలోని సింగరాయపల్లి గ్రామానికి చెందిన ఈ మధ్యకాలంలో ఎంబడి మరియమ్మ భర్త మరణించడం జరిగింది.విషయం తెలుసుకున్న టిడిపి యువ నాయకుడు చంద్రగిరి ప్రహల్లాద రెడ్డి వారి కుటుంబాన్ని పరామర్శించి అనారోగ్యంతో బాధపడుతున్న ఎంబడి మరియమ్మకు ఆర్థిక సహాయం చేసి మీ కుటుంబానికి మేము అండగా ఉంటామని భరోసా కల్పించారు బాల నరసింహారెడ్డి ,, టిడిపి నాయకులు గంగసాని రమణారెడ్డి, షేక్ పెద్దమావు,గంగసాని వెంకట్ రెడ్డి మరియు రమణయ్య,శ్రీనివాసులు రెడ్డి మరియు విజయ్ ,చంద్ర మరియు ప్రసాద్ రమేష్ నాయకులు పాల్గొన్నారు. యూత్ లీడర్ కొత్తకోట సుధాకర్ ఎన్ ఎం ఖదీరు, మహప్పీర, మాధవ సుబ్బ రాయుడు, షరీఫ్, రజకు పెద్దఎత్తున కార్యకర్తలు పాల్గొన్నారు.



## ప్రతి ఒక్కరికి ఉన్నత పదవులు

**(మొదటి పేజీ తరువాయి)** జరిగిందని అన్నారు. మదీనా దస్తగిరి కష్టపడి పని చేసిన సమయానికి న్యాయం జరగకుండా పోయిందని, ప్రస్తుతం ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి ఆశీస్సులతో జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ గా పదవి అందిందని అన్నారు. భవిష్యత్తులో మరింత పెద్ద పదవిని పొందగలరని చెప్పారు. భూమిని నమ్ముకున్న వాడు భవిష్యత్తులో మంచే జరుగుతుందన్న మాటకు వైయస్ జగన్మోహన్ రెడ్డి కుటుంబాన్ని నమ్ముకున్న వారికి ఎన్నటికీ అన్యాయం జరగదని ఈ సందర్భంగా ఆయన అన్నారు. రాబోవు రోజుల్లో కూడా ఈ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని కష్టపడి పని చేసిన ప్రతి ఒక్కరికి పదవులు తప్పక అందుతాయని అన్నారు. ప్రస్తుతం జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్, వైస్ చైర్మన్, సభ్యులుగా పదవులు పొందిన వారు కష్టపడి పని చేయాలని భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు అందిపుచ్చుకోవాలని అభినందిస్తూ అన్నారు.కడప ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సామాజిక వర్గానికి న్యాయం జరుగుతుందని కష్టపడి పనిచేసి ఉన్నత పదవులను అందుకోవాలని అన్నారు. వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం వచ్చినప్పటినుండి జగనన్నతోనే తన రాజకీయ ప్రయాణంలో పెట్టుకొని అప్పటి పని చేసిన మదీనా దస్తగిరి అని అన్నారు. ఆ ప్రయాణంలో ఎన్ని కష్టాలు నష్టాలు వచ్చిన జగనన్న వెంటనే చేసిన వ్యక్తి అని కొనియాడారు. మైదుకూరు శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి మాట్లాడుతూ గతంలో ఎన్నో ప్రభుత్వాలను చూసామని ఏ ప్రభుత్వంలోనూ ఈ విధంగా ప్రతి సామాజిక వర్గానికి సమానంగా న్యాయం చేయలేదని రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో ప్రతి సామాజిక వర్గానికి పేరుపేరునా న్యాయం చేయడం జరిగిందని అన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి ఎంతో కష్టపడి పని చేశారని ఆయనకు ఈరోజు న్యాయం జరిగిందని ఎంతో సంతోషంగా ఉందని అన్నారు.జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి మరింత కష్టపడి పని చేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకోవాలని, మరింత ఉన్నత పదవిని పొందాలని ఆకాంక్షిస్తున్ననన్నారు. జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ మదీనా దస్తగిరి మాట్లాడుతూ జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ పదవి రావడం తనకెంతో సంతోషంగా ఉందని రాష్ట్ర ముఖ్యమంత్రి మోహన్ రెడ్డి ఇచ్చిన పదవిని కష్టపడి పని చేసి మంచి పేరు ప్రతిష్టలు తెచ్చుకొంటానని అన్నారు. నాకు ఈ పదవి రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి, రాష్ట్ర ఉపముఖ్యమంత్రి ఎస్.బి. అంజాద్ భాష, ఎంపీ వైయస్ అవినాష్ రెడ్డి, మైదుకూరు శాసనసభ్యులు ఎస్ రఘురామిరెడ్డి ఆశీస్సులతో లభించిందని అన్నారు. తనకు తోడ్పాటు నిలిచిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతాభివందనాలు తెలిపారు.అనంతరం రాష్ట్ర హజ్ హౌస్ చైర్మన్ గౌస్ లాజం, మున్సిపల్ చైర్మన్ హర్షవర్ధన్ రెడ్డి, రాష్ట్ర వ్యవసాయ సలహా మండలి అధ్యక్షులు ఇరగమ్ రెడ్డి తిరుపాల్రెడ్డి, రాష్ట్ర వైసీపీ సీనియర్ నాయకుల అఫ్జల్ ఖాన్, టీటీడీ బోర్డు మెంబర్ యాదయ్య, కాల్ టాక్స్ హఫీసుల్లా, డాక్టర్ సోహెల్ అహమ్మద్ లు ప్రసంగించారు.తొలుత షేక్ మదీనా దస్తగిరి, జిల్లా వక్ఫ్ బోర్డు చైర్మన్ తోపాటు జిల్లా వక్ఫ్ బోర్డు వైస్ చైర్మన్ సయ్యద్ అలీ అక్బర్ (రిజ్వాన్),జిల్లా వక్ఫ్ బోర్డు సభ్యులు పఠాన్ మహమ్మద్ అలీ ఖాన్, రూపనగుడి అబ్దుల్ సుభాన్, షేక్ గౌస్ పీర్, పఠాన్ ఖాదిరుల్ల, చింతపల్లి షశావల్లి, ఇస్మాయిల్ సాబ్ గారి అన్వర్ సాబ్, షేక్ మహబూబ్ బాషా, షేక్ మహమ్మద్ ఉమర్, షేక్ కరిముల్లా లు జిల్లా వక్ఫ్ బోర్డు కార్యవర్గం సభ్యులుగా ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం పెద్ద ఎత్తున వారికి పూలమాలలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి అభినందనలు తెలిపారు.ఈ కార్యక్రమంలో నగర మేయర్ కే సురేష్ బాబు, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ బోర్డు చైర్మన్ పులి సునిల్ కుమార్, డిప్యూటీ మేయర్ నిత్యానంద రెడ్డి, నాయకులు, నాయకురాళ్ళు, అధికారులు పాల్గొన్నారు.

# కుక్క తెచ్చిన అనర్థం..

- వేర్వేరు చోట్ల రెండు రోడ్డు ప్రమాదాలు..
- ఇద్దరి రైతులకు తీవ్ర గాయాలు...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** కుక్క తెచ్చిన అనర్థానికి వేరువేరు చోట్ల ఇద్దరు రైతులు రోడ్డు ప్రమాదానికి గురై తీవ్రంగా గాయపడ్డారు. గాయపట్ట బాధితులను కుటుంబ సభ్యులు మదనపల్లి జిల్లా ప్రభుత్వాసుపత్రికి తరలించగా చికిత్స పొందుతున్నారు. పై రెండు ఘటనలపై పోలీసుల తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి. బీ కొత్తకోట మండలం నాయిని బావి వద్ద కుక్క అడ్డు రావడంతో కర్ణాటక రాష్ట్రం చేలూరు కడదల మర్రి కి చెందిన రైతు శంకరప్ప 49, సొంత పని మీద బైకులు బి కొత్తకోట మీదుగా మదనపల్లి లోని అనప గుట్టకు బయలుదేరాడు. స్కూటర్ మార్గమధ్యంలోని బీ కొత్తకోట మండలం నాయనబావి వద్దకు రాగానే ఓ కుక్క అడ్డు రావడంతో బైకు అదుపుతప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితున్ని స్థానికులు 108 వాహనములో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించగా చికిత్స పొందుతున్నాడు. అలాగే మరో సంఘటనలో చౌడేపల్లి మండలం, బయప్పల్లి పంచాయతీ 29 చింతమాకులపల్లి కు చెందిన రైతు రమేష్ 39సొంత పని మీద బైకులు పుంగనూరుకు వెళ్లాడు. పని ముగించుకుని తిరిగి స్వగ్రామానికి బైకులు రాత్రి 10:00 సమయంలో వెళుతుండగా పుంగనూరు సమ్మేపంలోని పుదీపట్ల వద్ద కుక్క అడ్డు రావడంతో బైకు అదుపు తప్పి పడి తీవ్రంగా గాయపడ్డాడు. బాధితుని స్థానికులు చికిత్స నిమిత్తం 108 వాహములు మదనపల్లి జిల్లా ఆసుపత్రికి తరలించగా డాక్టర్లు మెరుగైన వైద్యం అందించడంతో ప్రాణాపాయం తప్పి కోలుకుంటున్నాడు.

# గాజాలో మారణహోమం సృష్టిస్తున్న ఇజ్రాయెల్‌ను దైవమే శిక్షించాలి

సంఘ సేవకులు సయ్యద్ సలావుద్దీన్



**కడప మేజర్‌న్యూస్ :** ఆశ్రయం ఇచ్చిన పాలిస్తీన్ గాజాలో మారణ హోమం సృష్టిస్తూ వేల మంది చిన్నపిల్లలను చంపుతున్న ఇజ్రాయెల్ ను దైవమే శిక్షించాలని సంఘసేవకులు సయ్యద్ సలావుద్దీన్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మిడిలిస్టులైన అరబ్బులు ఐక్యతతో దాడి చేసి ఇజ్రాయెల్ ను మట్టు పెట్టాలన్నారు. మన దేశ ప్రధాని మోడీ జోక్యం చేసుకొని శాంతిని నెలకొల్పేందుకు కృషి చేయాలన్నారు. కడపలో ఇజ్రాయెల్ దుర్మార్గపుకాండను వ్యతిరేకిస్తూ శాంతిర్యాలి చేసేందుకు ముస్లిం మతగురువులు, రాజకీయాలకు అతీతంగా ముస్లిం పెద్దలు ముందుకు రావాలని కోరారు. అలా ఎవరైనా ముందుకు వచ్చి సారథ్యం వహిస్తే తాను తన వంతు సహకారం అందిస్తానని పిలుపునిచ్చారు.

# ఉచిత త్రాగునీటి పంపిణీ



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్:** పసుపుల వెంకటమ్మ ఛారిటబుల్ ట్రస్ట్, జేడి ఫౌండేషన్ సంయుక్త ఆధ్వర్యంలో దేవీ నవరాత్రుల సందర్భంగా త్రాగునీటి పంపిణీ నిర్వహిస్తున్నామని ట్రస్ట్ అధ్యక్షుడు పసుపుల సుబ్బ రాయుడు తెలిపారు. శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ లో ఆయన మాట్లాడుతూ తమ ట్రస్ట్ 2వ వార్షికోత్సవం సందర్భంగా దసరా 9 రోజుల పాటూ వైఎంఆర్ కాలనీలోని సుదర్శన్ బిరియానీ, కట్లెట్ అండ్ ఫాస్ట్ ఫుడ్ సెంటర్ వారి సహకారంతో శివాలయం సెంటర్ నందు సాయ ంత్రం 7 నుండి 12 వరకు దర్శనానికి వచ్చే భక్తుల కోసం త్రాగునీరు అందిస్తున్నామని వివరించారు. కార్యక్రమ నిర్వహణకు సహకరించిన వారికి ధన్యవాదాలు తెలిపారు.

# గ్రామదేవత అంకాలమ్మకు శరన్నవరాత్రి ఉత్సవాలు

బిందె సేవతో అభిషేకానికి ఏర్పాట్లు - రోజుకొక అలంకారంతో దర్శనం ఇవ్వనున్న అమ్మవారు..



**రాజుపాళెంమేజర్ న్యూస్:** గ్రామదేవత అంకాలమ్మ తల్లి నాలుగవ వార్షికోత్సవం దసరా ఉత్సవాలకు అన్ని ఏర్పాట్లు చేశారు మండల కేంద్రమైన రాజు పాళెం గ్రామంలోని కొత్త కొట్టాల లో అంకాలమ్మ కొలువై ఉంది ఇక్కడి భక్తులకు కోర్కెలు తీర్చే కొంగుబంగారంగా అమ్మవారు నిలిచి ఉన్నారు దసరా శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఆదివారం నుంచి పూజా కార్యక్రమాలు ఈ ఆలయంలో ప్రారంభం కానున్నాయి ఉదయం7-30 గంటలకు గంగమ్మ గుడి దగ్గర నుండి 101 మంది మహిళా భక్తులచే బిందెలతో తీసుకొచ్చిన గంగాజలంతో అంకాలమ్మ తల్లి ఉత్సవ విగ్రహం మూల విరాట్ కు అభిషేకం నిర్వహిస్తారు. అనంతరం దుర్గ హోమం తాత్కాలిక ప్రాణ ప్రతిష్ట అభిషేకాలు పూజలు నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఈ శరన్నవరాత్రి తొమ్మిది రోజులపాటు గ్రామదేవత అంకాలమ్మ తల్లి వివిధ రూపాల్లో భక్తులకు దర్శనం ఇస్తారు 15న ఆదివారం శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం 16న సోమవారం శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం 17న మంగళవారం శ్రీ సంతాన లక్ష్మి అలంకారం 18న బుధవారం శ్రీ భవానీ దేవి అలంకారం 19న గురువారం శ్రీ పార్వతి దేవి అలంకారం 20న శుక్రవారం శ్రీ సరస్వతి దేవి అలంకారం 21న శని వారం శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం 22న ఆదివారం శ్రీ మహిషాసుర మర్దిని దేవి అలంకారం అదే రోజు మధ్యాహ్నం 12 గంటల నుండి అన్న దాన కార్యక్రమం రాత్రి 8 గంటల నుంచి బొమ్మ దున్నపోతు గ్రామోత్సవం నిర్వహిస్తామన్నారు 23న సోమవారం అంకాలమ్మ తల్లి అలంకారంతో భక్తులకు దర్శనం ఇచ్చి సాయంత్రం నాలుగు గంటల నుండి ఊరేగింపుగా పెద్దమ్మ గుడి వద్దకు వెళ్లి శమీ వృక్ష దర్శనం అనంతరం గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు తెలిపారు



# ట్రాక్టర్ ఢీకొని రైతుకు తీవ్ర గాయాలు...



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** ట్రాక్టర్ ఢీకొనడంతో స్కూటర్లో ప్రయాణిస్తున్న ఓ రైతు తీవ్రంగా గాయపడ్డాడు. గాయపడ్డ రైతు పరిస్థితి విషమంగా ఉంది. ఘటనపై చౌడేపల్లి పోలీసుల కథనం మేరకు వివరాలు .. మండలంలోని దిగువపల్లి పంచాయతీ మాధవరం పల్లికి చెందిన రైతు ఆర్ నారాయణ(60) సొంత పనిమీద బైకులో మదనపల్లికి వెళ్లాడు. పని ముగించుకుని స్వగ్రామానికి అదే రోజే రాత్రి 10 గంటల ప్రాంతంలో తిరిగి ఇంటికి వస్తుండగా మార్గ మధ్యంలోని బోయకొండ క్రాస్ వద్ద ఎదురుగా వస్తున్న ట్రాక్టర్ రైతు బైకును ఢీకొంది. ఈ ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన రైతు నారాయణను స్థానికులు గుర్తించి 108 వాహనంలో మదనపల్లి జిల్లా ఆస్పత్రికి తరలించారు. ఘటనపై చౌడేపల్లి ఎస్సై రవీకుమార్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్టు తెలిపారు.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహించే పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

ప్రభుత్వ నిబంధనలు ప్రైవేట్,కార్పొరేట్ యాజమాన్యాలకు వర్తించవా.? - ఏఐఎస్ఎ జిల్లా ప్రధాన కార్యదర్శితుమ్మల లవకుమార్




**అన్నమయ్య బ్యూరో, మేజర్‌న్యూస్ :** ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి దసరా సెలవుల్లో కూడా పాఠశాలలు నిర్వహించే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలని ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ (ఏఐఎస్ఎ) జిల్లా ప్రధాన కార్యదర్శి తుమ్మల లవకుమార్ విద్యాశాఖ అధికారులను డిమాండ్ చేశారు. శనివారం ఆయన అన్నమయ్య జిల్లా కేంద్రమైన రాయచోటి పట్టణంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో మాట్లాడుతూరాష్ట్ర ప్రభుత్వం ఈ నెల 14 నుండి 24 వ తేదీ వరకు పాఠశాలలకు దసరా సెలవులను ప్రకటించడం జరిగింద న్నారు.అయితే అన్నమయ్య జిల్లా వ్యాప్తంగా రాయచోటి,రాజంపేట, కోడూరు, పీలేరు, మదనపల్లి, తంబళ్లపల్లి నియోజకవర్గాలలో కొన్ని ప్రైవేటు, కార్పొరేట్ యాజమాన్య పాఠశాలలు ప్రభుత్వ నిబంధనలను తుంగలో తొక్కి పదో తరగతికి స్పెషల్ క్లాసులం టూ,కొన్ని తరగతులకు సిలబస్ జరగ లేదంటూ, పాఠశాలలు నిర్వహించి పిల్లలను మానసిక ఒత్తిడిలోకి నెట్టుతున్నారని ఆరోపించారు. జిల్లా వ్యాప్తంగా అనేక విద్యాసంస్థలు రకరకాల పద్ధతుల్లో తరగతులు నిర్వహణ చేయాలనే ఆలోచనలలో ఉన్నట్లు సమాచారం ఉందన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడి నుండి ఉపశమనం కలిగేందుకు దసరా సెలవులను ప్రకటిస్తే పిల్లలకు అవకాశం కూడా లేకుండా ప్రవేట్ కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు పిల్లల స్వేచ్ఛను హరిస్తూ సెలవుల్లో కూడా తరగతుల నిర్వహించడం దారుణం అన్నారు.ప్రభుత్వ నిబంధనాలకు విరుద్ధంగా తరగతులు నిర్వహిస్తే అలాంటి పాఠశాలల ఎదుట ఆల్ ఇండియా స్టూడెంట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ప్రత్యక్షంగా ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని ఆయన హెచ్చరిం చారు.జిల్లా స్థాయి ఉన్నత విద్యాశాఖా ధికారులు తగు చర్యలు తీసుకుని ప్రభుత్వ నిబంధనలు తుంగలో తొక్కి పాఠశాలలను నిర్వహించే యాజమాన్యాలపై క్రిమినల్ కేసులు నమోదు చేసి ఆ పాఠశాల యొక్క గుర్తింపును రద్దు చేయాలనిడిమాండ్‌చేశారు.ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎ నాయకులు సాయికుమార్, వంశీ, నరేంద్ర, దామోదర్,గురువర్ధన్ తదితరులు పాల్గొన్నారు.

# పెండింగ్ బకాయిల చెల్లింపులు ఎప్పుడు?

- ఎస్‌టియు రాష్ట్ర నాయకులు బాలరాజు




**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** ఉద్యోగ, ఉపాధ్యాయులు అత్యవసరాల నిమిత్తం పొదుపు చేసుకున్న సొమ్మునుచెల్లించకుండా నెలలు,సంవత్సరాల తరబడి పెండింగ్‌లో ఉంచడం అన్యాయమని ఎస్.టి.యు రాష్ట్ర ఆర్థికకమిటీ సభ్యుడుబి.బాలరాజు పేర్కొన్నారు. పిఎఫ్,ఎపిజిఎల్ఐ,సరెండర్ లీవ్,మెడికల్ రీయంబర్స్‌మెంట్ తదితర బిల్లుల చెల్లింపులో జరుగుతున్న తీవ్ర జాప్యాన్ని నిరసిస్తూ,పోరుమామిళ్లలోని ఎస్టీయు భవన్‌లో రీజనల్ కన్వీనర్ కె.పుల్లయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో బాలరాజు మాట్లాడుతూ ఉద్యోగ, ఉపాధ్యాయులు తమ జీతాల నుండి ప్రతి నైలా మినహాయించి, వారి ఖాతాల యందు పొదుపుచేసుకున్నసొమ్మునుతీసుకోవాలన్నా కూడా ,నెలల తరబడి ఎదురు చూసి, ఇబ్బందులకు గురవడం ఈ ప్రభుత్వ హయాంలోనే చూస్తున్నా మన్నారు. సకాలంలో డబ్బులు అందక వివాహాలు లాంటి అత్యవసర కార్యక్రమాలను కూడా వాయిదా వేసుకోవాల్సిన దుస్థితి నెలకొందన్నారు. పి.ఆర్.సి డి.ఎ బకాయిల చెల్లింపులు పదవీవి రమణ తరువాత చెల్లిస్తామనే కొత్త ఆనవాయితీకి తెరలేపడం సరికాదన్నారు. నిరుపయోగమైన హెల్త్ కార్డులు పనిచేయక,వైద్య ఖర్చుల నిమిత్తం అప్పులు చేసి,చెల్లించిన మెడికల్ రీయంబర్స్ మెంట్ బిల్లులకు మోక్షం కలిగించాలన్నారు. అదేవిధంగా పెన్షనర్లు తమ పెన్షనరీ ఆర్థిక ప్రయోజనాల కోసం నెలల తరబడి కళ్లు కాయలు కాసేలా వేచి చూడాల్సిన దుస్థితి నెలకొందన్నారు ఇచ్చిన హామీ మేరకు సి.పి.ఎస్‌నురద్దుచేసి పాత పెన్షన్ ను ప్రవే శపెట్టకుండా కమిటీలతో కాలయాపన చేసి,చివరకు ఉద్యోగుల భవిష్యత్తుకు ఎలాంటి గ్యారెంటీలేనిజిపియస్‌ను అసెంబ్లీలో ఆమోదిం చడం మోసం చేయడమేనన్నారు.ఓపియస్ తప్ప జిపిఎస్ లాంటిఏప్రత్యామ్నయాన్నిఅంగీకరించే ప్రసక్తే లేదన్నారు. కెజిబివి ఉద్యోగులను రెగ్యులర్ చేసి,ఎంటిఎస్ వర్తింపజేయాలన్నారు. ఈ నెలాఖరు లోగా పెండింగ్‌బిల్లులను చెల్లించకపోతే జిల్లాలోని ఖజానా కార్యాల యాల ముట్టడికి పిలుపునిస్తా మన్నారు. ఈ కార్యక్ర మంలో జిల్లా అధ్యక్షుడు పి.రమణారెడ్డి,జిల్లా కార్యవర్గసభ్యులు శేఖర్ బాబు,శివారెడ్డి, రాజగోపాల్, సుబ్బారెడ్డి,పుల్లారెడ్డి, నారాయణరెడ్డి, క్రిష్ణారెడ్డి, సుబ్రమణ్యం, ప్రసాద్, వెంకట్రామయ్య ,శ్రీని వాసులు, నారాయణ,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుంచి దువ్వూరులో శవన్నరాత్రి ఉత్సవాలు

**దువ్వూరు, మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన దువ్వూరులో నేటి నుంచి మత్కన్యకా పరమేశ్వరీ దేవి శరన్నవరాత్రి మహోత్సవాలు (దసరా ఉత్సవాలు) నిర్వహిస్తున్నట్లు దువ్వూరు ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు లింగం పట్టాభిరామయ్య తెలిపారు. శనివారం ఆయన దువ్వూరులో మాట్లాడుతూ శరన్నవరాత్రి వేడుకలను ఘనంగా నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. నవరాత్రి వేడుకలలో భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా సంబరాలు జరుపుకునేందుకు అన్ని సౌకర్యాలు కల్పించామన్నారు. ప్రతిరోజు సాయంత్రం అమ్మవారు ప్రత్యేక అలంకారంతో భక్తులకు దర్శనం ఇస్తారని తెలిపారు. విజయదశమి రోజు నిర్వహించే శమీ దర్శనం, రాత్రి 10 గంటలకు గ్రామోత్సవం నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. కావున భక్తులందరూ ప్రతిరోజు అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని పట్టాభి రామయ్య కోరారు.

## సీఎం జగన్ దృష్టికి నాయి బ్రాహ్మణుల సమస్యలు



**పులివెందుల మేజర్ న్యూస్:** రాష్ట్రవ్యాప్తంగా నాయి బ్రాహ్మణులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి దృష్టికి పులివెందుల ప్రాంత వాసి ఏ బి ఎన్ హెచ్ పి ఎస్ అధినేత్రి భవ్య దొండవాగు తీసుకెళ్లారు. ఆ మేరకు ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయంలో శనివారం ఆమె జగన్మోహన్ రెడ్డిని కలుసుకుని సమస్యలను వివరించారు. సమస్యల పట్ల ముఖ్యమంత్రి జగన్ సానుకూలంగా స్పందించినట్లు భవ్య ఈ సందర్భంగా వెల్లడించారు. ముఖ్యమంత్రిని కలుసుకున్న వారిలో రాష్ట్ర నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ నూతన చైర్మన్ తొండమల్ల పుల్లయ్య, నాయిబ్రాహ్మణ కార్పొరేషన్ కర్నూల్ జిల్లా డైరెక్టర్ నారాయణ స్వామి. ప్రకాష్ లు తదితరులు పాల్గొన్నారు.

## మండల పెయింటర్స్ నూతన కమిటీ



**కలసపాడు మేజర్ న్యూస్ :**కలసపాడు మండలంలో ఉన్నటువంటి పెయింటర్స్ నూతన కమిటీనీ ఏర్పాటు చేయుటకు న్యూ బద్వేల్ పెయింటర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో పెయింటర్స్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగినది. ప్రెసిడెంట్‌గా పల్లె ఓబులేసు వైస్ ప్రెసిడెంట్ గా యంబడి భాస్కర్ సెక్రటరీ గా గుడిమెట్ రామ్మోహన్ సన్నీ ఆర్ట్స్ జాయింట్ సెక్రెటరీ గా పశువుల చంద్రశేఖర్ ట్రెజరర్ గా అచ్చు కట్ల చిన్న రంగయ్య వర్కింగ్ ప్రెసిడెంట్ గా ఓబులాపురం యాకోబ్ వీరిని ఎన్నుకోవడం జరిగినది తదనంతరం ఇటీవల సగిలి తామస్ పెయింటర్ గుండెపోటుతో మరణించినందువల్ల వారి కుటుంబానికి కలసపాడు మండల పెయింటర్స్ అసోసియేషన్ నుండి తామస్ కుటుంబానికి థామస్ పెద్ద కుమారుడు రాజుకి మా వంతు సహాయం 24 వేల రూపాయలు అందించడం జరిగినది కమిటీ సభ్యులు తెలిపారు.

## బెట్టింగుల జోలికి వెళితే కఠిన చర్యలు

## - ఎస్సై నాగ మురళి

**కలసపాడు మేజర్ న్యూస్ :**యువకులను భ్రమ పెడుతూ అధిక మొత్తంలో డబ్బు సంపాదించవచ్చని ఆశలు రేకెత్తించేలా క్రికెట్ బెట్టింగ్ నిర్వహిస్తూ అమాయకులను మోసం చేయాలని చూస్తే ఊరుకునేది లేదని కలసపాడు ఎస్సై నాగ మురళి కలసపాడు మండల ప్రజలను, యువకులను హెచ్చరించారు. ఐ.సి.సి క్రికెట్ ప్రపంచ కప్ 2023 జరుగుతున్న నేపథ్యంలో మండలం లో పోలీస్ నిఘా బలపరచి విస్తృతంగా తనిఖీలు చేయటం జరుగుతుందని, బెట్టింగ్ అంటూ పట్టుపడితే కఠిన చర్యలు తీసుకుంటానని కలసపాడు ఎస్ఐ నాగ మురళి అన్నారు. అమాయకుల బలహీనతలను ఆసరాగా చేసుకుని ఎవరైనా డబ్బు ఆశ చూపించి క్రికెట్ బెట్టింగ్ లకు పాల్పడినా, నిర్వహించినా, ప్రోత్సహించినా ఉపేక్షించనని హెచ్చరించారు. ఏ.పి జూద చట్టం ప్రకారం కేసులు నమోదు చేయడమే కాకుండా కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, సస్పెక్ట్ షీట్లు ఓపెన్ చేయడం జరుగుతుందని మరియు గ్రామాలలో బెల్ట్ షాపులో నిర్వహిస్తే వారిపై కఠినమైన చర్యలు తీసుకోబడును అని ఎస్సై నాగమురళి తెలిపారు.

## 16న గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం.

**చిన్నమండెం మేజర్ న్యూస్:** ఈనెల 16న ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డిల చేతులమీదుగా చిన్నమండెం మండలంలోని బోడిరెడ్డి గారిపల్లె గ్రామ సచివాలయం ప్రారంభోత్సవం జరుగుతుంది. అలాగే చిన్నమండెం మండలం బోడిరెడ్డిగారిపల్లె గ్రామ సచివాలయం, వైఎస్ఆర్ రైతుభరోసా కేంద్రం, విలేజ్ క్లినిక్,డిజిటల్ లైబ్రరీ ల నిర్మాణాలను ఒకే ప్రాంగణంలో మోడల్‌గా సర్వాంగసుందరంగా నిర్మింపచేసారు. ఈ నెల 16వ తేదీ సోమవారం గంటలకు ఎంపి మిథున్ రెడ్డి, ఎంఎల్ఏ శ్రీకాంత్ రెడ్డి, జెడ్ పి మాజీ వైస్ చైర్మన్ దేవనాథ రెడ్డిల చేతులమీదుగా ఈ నూతన భవనాలను ప్రారంభించనున్నారు.





## జర్నలిస్ట్‌లకు క్రీడలు అవసరం : వైయస్ అభిషేక్ రెడ్డి, వైయస్ మనోహర్ రెడ్డి

**పులివెందుల మేజర్ న్యూస్:** నిత్యం మానసిక ఒత్తిడికి గురవుతూ విధులు నిర్వహించే పాత్రికేయులకు క్రీడలు చాలా ముఖ్యమైనటువంటి అవసరమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వైద్య విభాగం రాష్ట్ర కార్యదర్శి వైయస్ అభిషేక్ రెడ్డి, మున్సిపల్ ఇంచార్జ్ వైయస్ మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. పులివెందులలోని వైయస్ రాజశేఖర్ రెడ్డి ఇండోర్ స్టేడియంలో నిర్వహిస్తున్న రాష్ట్రస్థాయి జర్నలిస్టుల సెటిల్ టోర్నమెంట్ కు వారు ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథులు మాట్లాడుతూ రాష్ట్రస్థాయి జర్నలిస్టుల క్రీడా పోటీలకు పులివెందుల వేదిక అవడం సంతోషంగా ఉందన్నారు జర్నలిస్టుల సంక్షేమం కోసం నిరంతరం వైయస్ జగన్మోహన్ రెడ్డి పని చేస్తున్నారని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. క్రీడలు మానసిక శారీరక వికాసానికి ఉపయోగపడతాయన్నారు జర్నలిస్టుల క్రీడా పోటీలకి తాము ఎప్పుడూ అండగా ఉంటామని తమ సహాయ సహకారాలు అందిస్తామని ఆయన తెలిపారు. వాటిలో భాగంగా పులివెందుల అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ పాడ ఓఎస్డి అనిల్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల క్రీడా పోటీలకు రాష్ట్రవ్యాప్తంగా జర్నలిస్టు పులివెందులకు రావడం తమకు సంతోషకరమైన పరిణామం అన్నారు. క్రీడలకు రాష్ట్రప్రభుత్వంఅత్యధిక ప్రాధాన్యత ఇస్తుందన్నారు. పులివెందులలో రాష్ట్ర స్థాయి క్రీడాకారులను తయారు చేయడానికి అవసరమైన క్రీడా మైదానాలను అభివృద్ధి చేసిన విషయాన్ని ఆయన గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో పులివెందుల మార్కెట్ యార్డ్ చైర్మన్ చిన్నప్ప పులివెందుల పురపాలక సంస్థ చైర్మన్ వరప్రసాద్ సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్ రెడ్డి లు మాట్లాడుతూ జర్నలిస్టులకు పని ఒత్తిడితో మానసికంగా ఇబ్బంది పడకుండా ఉండేందుకు క్రీడలు ఎంతో ఉపయోగ పడతాయి అని ప్రజలకు ప్రభుత్వానికి వారదు లు జర్నలిస్ట్ లని భవిష్యత్ లో ఏ కార్యక్రమం నిర్వహించుకున్న తమ వంతు సహాయ సహకారాలు అందిస్తామన్నారు.వైసీపీ కౌన్సిలర్ పార్లపల్లి కిషోర్ వేంపల్లి సర్పంచ్ ఆర్ శ్రీనివాసులు తోపాటు వైసీపీ నాయకులు కడియాల లక్ష్మీనారాయణ డేనియల్ తదితరులు పాల్గొన్నారు. పాత్రికేయులకు క్రీడా పోటీల నిర్వహణ మంచి పరిణామం – శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి వృత్తిలో నిత్యం మానసిక ఒత్తిడిని ఎదుర్కొంటూ క్షణం క్షణం వార్తా సేకరణ కోసం పాటుపడే జర్నలిస్టులోకి క్రీడల ద్వారా మానసిక ఉల్లాసంతో పాటు ఒత్తిడికి గురి అవ్వకుండా ఉపశమనం లాగా క్రీడలు ఉపయోగపడతాయని శాసనమండలి సభ్యులు భూమిరెడ్డి రాంగోపాల్ రెడ్డి అన్నారు ఆయన రాష్ట్ర వ్యాప్తంగా పాల్గొన్నారు పరిచయం చేసుకున్నారు రాబోయేటటువంటి రోజుల్లో రాష్ట్ర ప్రభుత్వమే జర్నలిస్టులకు క్రీడా పోటీలు నిర్వహించేలా ప్రయత్నం చేస్తానని తెలిపారు ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మైసూర్ రెడ్డి తోపాటు జెశాప్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విజయ్ కుమార్ , టోర్నీ కన్వీనర్ రమణారెడ్డి,టోర్నీ చైర్మన్ భూమి రెడ్డి శ్రీనాథ్ రెడ్డి , రాష్ట్ర ఉపాధ్యక్షులు రాజు, వెంకటరెడ్డి, సుబ్బారెడ్డితోపాటు జేశాప్ నాయకులు జర్నలిస్టులు పాల్గొన్నారు.

**నేడు జరిగిన మ్యాచ్‌ల ఫలితాలు**

మొత్తం 25 జిల్లాల కి సంబంధించి 20 జెట్లు పాల్గొన్నాయి. ఈ రోజు జరిగిన పోటీలలో అతిద్య జెట్టు పులివెందుల,వెస్ట్ గోదావరి, బాపట్ల సెమీఫైనల్ కు చేరగా ఇంకో సెమీ ఫైనల్ స్థానం కోసం అన్నమయ్య, నెల్లూరు జట్టులు క్వార్టర్ ఫైనల్‌లో తల పడతాయి.

## మైనార్టీల మనోభావాలను దెబ్బతీస్తున్న ప్రభుత్వం



**కడప మేజర్ న్యూస్:** కడప నగరంలోని యాకూబ్ సాబ్ మసీద్ యొక్క స్మశాన గోడ మరియు అర్చి కూల్చివేత నిర్ణయాన్ని వ్యేతిరేకిస్తు నిరసన కార్యక్రమంలో మైనారిటీ సోధరులందరు భారీగా పాల్గోనడం జరిగినది. ఈ కార్యక్రమం వివిఎస్ అమీర్ బాబు ఆధ్వర్యంలో చేయడం జరిగినది వివిఎస్ అమీర్ బాబు మాట్లాడుతూ కడప నగరములో అతి పురాతనమైన మసీద్ యొక్క ప్రహరీ గోడ కుల్చడం అన్యాయం అని ఆయన మాట్లాడారు కొన్ని వందల సంత్సరాల నుండి చనిపోయిన తరువాత తెచ్చి మా మత గురువులు,మరియు ముస్లిం సోదరులదరిని ఇక్కడ కననం చేయడం జరుగుతుంది. కానీ వైసిపి ప్రభుత్వం ఎక్కువ రోజుల నుండి ముస్లింల మీద దౌర్జన్యం చేయడం జరుగుతుది అన్నారు. ఈ వైసీపీ ప్రభుత్వానికి ముస్లిం సోదరుల ఓట్లు కావాలి తీరా చూస్తే అధికారం వచ్చిన తర్వాత వారి మీదనే దౌర్జన్యాలు, అక్రమాలు, అన్యాయాలు, చేస్తున్నారని చెప్పి మరియు మన సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి సొంత జిల్లా అయిన కడప జిల్లా ఈ జిల్లాలోనే కడప నియోజకవర్గ ఎమ్మెల్యే డిప్యూటీ సీఎం మరియు మైనార్టీ మినిస్టర్ అయినా ఈ అంజద్ భాషా ముస్లిం మైనార్టీల మనోభావాలు దెబ్బ తినే విధంగా ప్రవర్తిస్తూ రోడ్డు ఎంక్రోజుమెంట్ అని చెప్పి ఈ మసీదు ప్రహరీను కూల్చేందుకు మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ వారు ప్రయత్నిస్తున్నారు సాక్షాత్తు డిప్యూటీ సీఎం దీనిని ప్రోత్సహిస్తున్నారు ఆయన దీనికి సంబంధించి గవర్నమెంట్ దగ్గర నుంచి 7 కోట్ల 80 లక్షల రూపాయలు మసీదు పేరు మీద అకౌంట్లో వేయకుండా వర్ఫ్ బోర్డు అకౌంట్ లో వేసుకొని ఆ డబ్బులు కాజేసీ సొమ్ము చేసుకోవాలని చెప్పి ఈ అంజద్ భాషా చూస్తున్నారు కానీ మా ముస్లింలందరూ ఒక్క నయా పైస కూడా మాకు వద్దు మా స్థలం నుంచి ఒక ఇంచు కూడా పోనివ్వము అవసరం అయితే మేమందరం మా ప్రాణాలు అర్పించి అయినా ఈ మసీదు ప్రహరీని కాపాడుకుంటామని పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేయడం జరిగినది. ముస్లింలందరూ పెద్ద ఎత్తున నిరసన చేయడం జరిగినది. కానీ కమిషనర్ అందుబాటులో లేని కారణంగా కడప డిఎస్పి అక్కడికి చేరుకొని హామీ ఇవ్వడం జరిగినది వచ్చే మంగళవారం కమిషనర్‌తో ఈ సమస్య పరిష్కారం అయ్యేంతవరకు ఈ గోడను కూల్చడం జరగదు అని చెప్పి ముస్లింలందరికీ మరియు వివిఎస్ అమీర్ బాబుకి హామీ ఇవ్వడం జరిగినది.

## 15 నుండి ధ్యాన దసరా ఉత్సవాలు

**కడప సిటీ మేజర్ న్యూస్:** ఈనెల 15 నుండి 17వ తేదీ వరకు మూడు రోజులపాటు సామూహిక సంగీత ధ్యానము, ఆధ్యాత్మిక ప్రవచనాలు, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయని ప్రొద్దుటూరు పిరమిడ్ స్పిరిచువల్ ట్రస్ట్ ధ్యాన దసరా ఉత్సవ కమిటీ సభ్యులు డి సతీష్ కుమార్, ఎంసిసి ఓబయ్య, రెడ్డి వెంకటసుబ్బయ్య, ఎం సత్యనారాయణ, ఆర్ అనిల్ కుమార్,సుదీప్తి తదితరులు పేర్కొన్నారు. శనివారం కడప నగరం వైయస్సార్ మెమోరియల్ ప్రెస్ క్లబ్ లో వారు పాత్రికేయుల సమావేశంలో మాట్లాడుతూ బ్రహ్మర్షి పితామహ పత్రీజీ ఆశీస్సులతో స్వర్ణమాల పత్రీజీ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం నిర్వహిస్తున్నామన్నారు. రాయలసీమలో మెగా పిరమిడ్ శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పిరమిడ్ ధ్యాన మహాక్షేత్రం 108 ఐ 108 అడుగుల పిరమిడ్‌లో జరుగుతున్న మూడు రోజుల జ్ఞాన దసరా ఉత్సవాలకు కులమతాలకు అతీతంగా అందరికీ స్వాగతం పలుకుతున్నామన్నారు. శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి పిరమిడ్ ధ్యాన మహాక్షే త్రం, పోట్లదుర్తి గ్రామం, బిస్మిల్లా బాద్ నందు ఈ ఉత్సవాలు జరుగుతాయని తెలిపారు. ఉదయం 6 గంటల నుండి ఎనిమిది గంటల వరకు సామూహిక సంగీత ధ్యానం 8 నుండి 8:30 వరకు స్వర్ణమాల పత్రీజీ సందేశము 9 నుండి 10 వరకు టిఫిన్ పది నుంచి ఒంటిగంట వరకు విశిష్ట అతిథుల పరిచయము సత్కారాలు సీనియర్ పిరమిడ్ మాస్టర్ల సందేశాలు ఉంటాయని తెలిపారు. మధ్యాహ్నం ఒకటిన్నర నుండి రెండున్నర వరకు సాంస్కృతి కార్యక్రమాలు రెండున్నర నుండి మూడున్నర వరకు సంగీత నాద ధ్యానము మూడున్నర నుండి 6 గంటల వరకు ముఖ్య అతిథుల సందేశం ఉంటుందని తెలిపారు.



# మదనపల్లెలో టిడిపి శ్రేణుల కొవ్వొత్తులు,కాగడాల ర్యాలీ

– చంద్రబాబు హెల్త్ బులిటెన్ వెంటనే రిలీజ్ చేయాలని డిమాండ్



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టును ఖండిస్తూఆయన ఆరోగ్య పరిస్థితులు విషమించడం పట్ల అధికారుల వైఖరిపట్ల మదనపల్లి పట్టణం స్థానిక నిమ్మనపల్లి సర్కిల్ నందు మాజీ శాసనసభ్యులు, నియోజకవర్గం ఇంచార్జి దొమ్మలపాటి రమేష్ ఆధ్వర్యంలో తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆరోగ్య పరిస్థితులు విషమిస్తున్నా పట్టించుకోక పోవటంఅధికారుల వైఖరి పట్ల నిరసన తెలుపుతూ ప్రజాగళం పేరుతో టిడిపి శ్రేణులు పెద్దఎత్తున కొవ్వొత్తులు,కాగడాల ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మదనపల్లి నియోజకవర్గ యువ నాయకులు దొమ్మలపాటి యశశ్వి రాజ్,మదనపల్లి మండల అధ్యక్షులు దేవరింటి శ్రీనివాసులు,మాజీ శాసనసభ్యులు షాజహాన్ భాష,గంగారపు రాందాస్ చౌదరి, తెలుగు యువత రాష్ట్ర అధ్య క్షులు శ్రీరామ్ చిన బాబు,టిడిపి రాజంపేట పార్ల మెంట్ అధికార ప్రతినిధి ఆర్.జె.వెంకటేష్,జనసేన నాయకులు రామాంజనేయులు,దారం అనిత, నిమ్మన పల్లి అధ్యక్షులు పూర్రా వెంకట రమణ,తెలుగుదేశం పార్టీ నాయకులు సీతప్ప, మునిరత్నం,రాటకొండ సోమశేఖర్,రఘునాథ్ నాయుడు,మునిరాజ,చల్లా నరసింహులు,సాకే కృష్ణమూర్తి, రామాంజనేయులు,చలపతి నాయుడు, కాశీ శ్రీరామ్ వాల్మీకి,పసుపులేటి శ్రీనివాసులు,కత్తి అరుణ్,చుక్క విజయ్ కుమార్,తాజ్ భాష, ఎస్.ఎం.రఫీ, దాదు,సికిందర్,బావాజాన్,శివకృష్ణ,ప్రభాకర్,పూల మురళి,విజయ్,గోపి,విజయమ్మ వ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పెల్గొని నిరసన తెలియజేశారు.

# వాక్ ఫర్ ఫ్రీడమ్ ర్యాలీ...



**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** ఏ 21 ,మూమెంట్ ఇండియా వారి సౌజన్యంతో గ్రామ జోతి సొసైటీ సూచనల మేరకు హెల్పింగ్ మైండ్స్ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ ర్యాలీ వైఎస్ ఆర్ సర్కిల్ నుండి రాగమాను వరకు నిశబ్ద ర్యాలీ నిర్వహించారు. ర్యాలీని ఏఎస్ఐ రెడ్డప్ప జెండా ఊపి ప్రారంభించారు .ర్యాలీ నీ ఉద్దేశించి మాట్లాడుతూ మానవ అక్రమ రవాణా అరికట్టడానికి హెల్పింగ మైండ్స్ యువత కృషి అభినందనీయమని పేర్కొన్నారు .హెల్పింగ్ మైండ్స్ వ్యవస్థాపకులు అబూబక్కర్ సిద్దిక్ మాట్లాడుతూ బానిసత్వం లేని ప్రపంచం సాధ్యమే మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు వుంటుందని ఒక్క అడుగుతోనే అనేక మంది బాధితులకు అండగా నిలబడాలని, ఆధునిక కాలంలో కూడా బానిసత్వం కొనసాగుతోందని మానవ అక్రమ రవాణా అరికట్టడానికి తమ సంస్థ కృషి చేస్తుందని ,ర్యాలీ లో పాల్గొన్న ప్రతి ఒక్కరికీ ప్రశంస పత్రములు అందించారు. కార్యక్రమంలో హెల్పింగ్ మైండ్స్ సభ్యులు సిరాజ్,తుపాకుల శివ,నాగేంద్ర ,పురుషోత్తం,సాకేప్రవీణ్ ,కళ్యాణ్ , బావదీశ్, లోకేష్, ఆంధ్ర ప్రదేశ్ గిరిజన సంక్షేమ పాఠశాల యాజమాన్యం తదితరులు పాల్గొన్నారు.

# అన్నదానం కార్యక్రమం



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్ :** స్థానిక పట్టణంలో 39వ వార్డు అమ్మ హెల్పింగ్ హ్యాండ్-కువైట్ ఆధ్వర్యంలో వికసిత ఫౌండేషన్ చైర్మన్ శూలం లక్ష్మీదేవి సహకారంతో రమణా నాయుడు, వెంకటేశ్వరికుమారుడుఆదిత్యానాయుడు నాలుగో పుట్టిన రోజు సందర్భంగా పేదలకు అన్నదానం చేశారు. శూలంలక్ష్మీదేవిమాట్లాడుతూ పుట్టినరోజులు ఏవైనా శుభకార్యాలు చేసేటప్పుడు బోజనాలు మిగులు నప్పుడు ఎక్కడ పేదలు వున్నారో అక్కడి పంపి వారి ఆకలి తీర్చడం వలన మనకి మన పిల్లకి దేవుని ఆశీర్వాదం వుంటుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో రంగ, అకిల్ రెడ్డి, శ్రీనివాసులరేడ్డి, పాల్గొన్నారు.

# అబ్బురపరిచిన చిన్నారుల విన్యాసాలు

యాదల పాఠశాలలో ముందస్తు దసరా ఉత్సవాలు..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** ముందస్తు దసరా ఉత్సవాల్లో భాగంగా వల్లూరులోని శ్రీ యాదల శేషగిరి మెమోరియల్ ఇంగ్లీష్ మీడియం పాఠశాలలో శుక్రవారం చిన్నారులు ప్రదర్శించిన విన్యాసాలు వేషధారణ ఆకట్టుకున్నాయి, దసరా శరన్నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా అమ్మవారు రోజుకు ఒక అవతారంలో భక్తులకు దర్శనం ఇచ్చినట్లుగా చిన్నారుల వేషధారణతో పాఠశాల ప్రాంగణం లో సందడి వాతావరణం నెలకొంది అలాగే దుష్ట రక్షణ శిక్ష రక్షణలోకాళికామాతరాక్షససంహారంచిన్నారులుచేసిన నృత్య రూపం విన్యాసాలు అబ్బురపరిచాయి, పాఠశాల కరస్పాండెంట్ ఆంజనేయులు (అంజి), ఉపాధ్యా యులబృందం ఆధ్వర్యంలో ముందస్తుదసరాఉత్సవాలు ఘనంగా నిర్వహించారు,కార్యక్రమంలోకరస్పాండెంట్ఆంజనేయులు (అంజి), ఉపాధ్యాయుని ఉపాధ్యాయనీలు ,విద్యార్థిని విద్యార్థులు, ఉత్తమ రెడ్డి పాల్గొన్నారు..



# చంద్రబాబు ప్రాణానికి ముప్పు



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** చంద్రబాబు ప్రాణానికి ముప్పు వుందని నందమూరి యువ సేవా సమితి అధ్యక్షుడు గోమేధికమ్ సుదర్శన్ అనుమానం వ్యక్తం చేశారు. స్కిల్ డెవలప్మెంట్ స్కీమ్ లో స్కామ్ జరిగిందంటూ వైసిపి ప్రభుత్వం అక్రమకేసులు ఆపాదించి రాజమండ్రి కేంద్రకారాగారంలో నిర్భంధించిన మాజీ ముఖ్యమంత్రి, తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడికి రాజమండ్రి సెంట్రల్ జైల్లో ఆయన స్నానం చేసే నీటి దగ్గరనుండితీసుకునే ఆహారం, ఆయన వుంటున్న పరిసరాలు కావాలనే కలుషితం చేస్తున్నారని, అలాగే ఆయన ఆరోగ్యం గురించి జైలు అధికారులు ఒక రకంగా, వైద్యులు మరో రకంగా చెపుతూ ఆందోళన కలిగిస్తున్నట్లు పలు ప్రసారమాధ్యమాలలో వస్తున్న కథనాలు, ఆయన ఆరోగ్యం పట్ల పాలకులు మాట్లాడుతున్న తీరును బట్టిమననాయకుడునారా చంద్రబాబు నాయుడుకు ఏదైనా జరిగితే ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్ రెడ్డి పూర్తి బాధ్యత వహిం చాలని, మెరుగైన వైద్య సదుపాయాలని కలిగిం చాలని డిమాండ్ చేశారు. పట్టణ నందమూరి యువసేవాసమితి ఆధ్వర్యంలో వరుసగా శనివారం 35 వ రోజు స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలోని మదర్ థెరెసా విగ్రహం వద్ద బాబు తో మేము అంటూ ప్ల కార్డుల(ప్రకటన పత్రాలు)తో నిరసన తెలియజేశారూ. తెలుగుదేశం పార్టీ లీగల్ సెల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సి.గుర్రప్పయాదవ్, తెలుగుదేశం పార్టీ కడప పార్లమెంటరీ మైనారిటీ సెల్ కార్యనిర్వాహక కార్యదర్శి టప్పా మహబూబ్ బాష,పట్టణ సిబిఎన్ ఆర్మీఇన్చార్జిసి జె.వెంకట సుబ్బయ్య, కడప పార్ల మెంటరీ తెలుగుదేశంపార్టీ కార్యదర్శి సి.సిద్ధయ్య, కడప పార్లమెంటరీ తెలుగు యువత కార్య నిర్వాహక కార్యదర్శి కూనపురి రామునాయుడు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల జీవితాలలో జ్ఞానజ్యోతిని వెలిగించాలి




**కడప మేజర్ న్యూస్ :** అంగన్వాడి సిబ్బంది ,ఉపాధ్యాయుల ఆరు రోజుల శిక్షణ ముగింపు కార్యక్రమంలో జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డా.అంబవరం ప్రభాకర్ రెడ్డి మరియు ఐసిడిఎస్ ప్రాజెక్టు డైరెక్టర్ శ్రీ లక్ష్మిఫౌండేషన్ లిటరసీ న్యూమారసిలో బాగా మహిళా శిశు సంక్షేమ శాఖలో పనిచేస్తున్న చైల్డ్ డెవలప్మెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్స్ మరియు సూపర్వైజర్లుకు ప్రాథమిక పాఠశాలలో పనిచేస్తున్న ఉపాధ్యాయులకు ఆరు రోజులపాటు రెసిడెన్షియల్ శిక్షణ కార్యక్రమం గ్లోబల్ ఇంజనీరింగ్ కాలేజీ, కడప నందు ఈ శిక్షణ ముగింపు కార్యక్రమం కి జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రాజెక్ట్ డైరెక్టర్ శ్రీ లక్ష్మి ముఖ్య అతిదులు గా విచ్చేసి శిక్షణలో పాల్గొన్న జిల్లా స్థాయి రిసోర్స్ పర్సన్స్ ఉద్దేశించి మాట్లాడడం జరిగింది.జిల్లా సమగ్ర శిక్ష ప్రాజెక్టు అధికారి డాక్టర్ అంబవరం ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూమూడునుంచిఎనిమిది సంవత్సరాల వయస్సు గల పిల్లలు అందరూ తప్పకుండా చదవడం ,రాయడం, చతుర్విధ ప్రక్రియలను చేయగలిగేలా చేయడం ఈ శిక్షణ కార్యక్రమం యొక్క ముఖ్య ఉద్దేశం. కావున శిక్షణలో పాల్గొన్న ప్రతి ఒక్కరూ కూడా ఈ శిక్షణ కార్యక్రమంను సద్వినియోగం చేసుకొని మీరు మండల స్థాయిలో జరిగే శిక్షణ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్‌కి మిగిలిన ఉపాధ్యాయులకుశిక్షణ ఇచ్చి క్షేత్రస్థాయిలో ఈ కార్యక్రమం అమలు అయ్యే విధంగా చేయాలి అని తెలియజేశారు.అదేవిధంగా విద్యార్థులకు చదువుతోపాటు సంస్కారం , జ్ఞానం తో పాటు లోకజ్ఞానం పెంపొందించే దిశగా భయము కన్నా భక్తి భావాలు మిన్నగా ఉండే విధంగా విద్యాబోధన జరగాలని తద్వారా నైతిక విలువలు పెంపొందించి నిజ జీవితంలో ఉన్నత స్థానాలు చేరుకుంటారని ఆయన అన్నారు అదేవిధంగా ఉపాధ్యాయులు ఎప్పటికప్పుడు శిక్షణను పొంది నాణ్యమైన విద్యా బోధనకు కృషి చేయాలని ఆయన అన్నారు.మూడు నుంచి ఆరు సంవత్సరాల పిల్లలు అందరూ కూడా చిన్నపిల్లలు కాబట్టి వారికి ఆట పాటలు , కృత్యాలు, కథల ద్వారా బోధన చేసినట్లయితే వాళ్ళు చక్కగా అవగా హన చేసుకుని నేర్చుకోవడానికి వీలవుతుందని చెప్పడం జరిగింది. కృత్యాల ద్వారా ఎప్పుడైతే బోధన జరుగుతుందో పిల్లవాడు పాఠశాల రావడానికి ఆసక్తి పెరుగుతుంది తద్వారా డ్రాప్ ఔట్ స్థాయిని తగ్గించవచ్చు అని వివరించడం జరిగింది. అలాగే విద్యార్థులు మరియు ఉపాధ్యాయుల ఆరోగ్యంగా మరియు మానసికంగా బాగా ఉన్నప్పుడు మాత్రమే విద్యార్థిలో అభ్యసన స్థాయి బాగా జరుగుతుంది. కాబట్టి ఆరోగ్యంగా మానసికంగా ఉండడానికి ఎలాంటి జాగ్రత్తలు తీసుకోవాలో వివరించడం జరిగింది .ఐసిడిఎస్ జిల్లా ప్రాజెక్టు అధికారి శ్రీ లక్ష్మి మాట్లాడుతూ విద్యార్థులను అంగన్వాడి స్థాయి నుంచే విద్యాపరంగా ఆరోగ్యపరంగా ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని రానున్న కాలంలో అంగన్వాడి సిబ్బంది మరింత చురుగ్గా పాల్గొని విద్యార్థులు భవిష్యత్తుకు బంగారు బాటలు వేయాలన్నారు.ఈ శిక్షణా కార్యక్రమానికిరాష్ట్రపరిశీలకులుగా అల్లం సత్యనారాయణ , నోడల్ అధికారిగా వాణిశ్రీ , పర్యవేక్షకురాలిగా అకాడమీక్ మానిటరింగ్ అధికారి ధనలక్ష్మి ,రామాంజనేయరెడ్డి,విజయలక్ష్మి,కీ రిసోర్స్ పర్సన్‌లుగా శ్రీ చంద్ర ఓబుల్ రెడ్డి, శోభారాణి, శ్రీహరి, నాగేశ్వరరావు, సౌభాగ్యమ్మ,మదాలస, వరలక్ష్మి వ్యవహరించారు.

# ఎమ్మెల్యేకి ఎంపీకి కృతజ్ఞతలు

**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** మండలంలోని మాలేపాడు గ్రామానికి చెందిన మేకల వీర భాస్కర్ రెడ్డికి జిల్లా వైఎస్ఆర్సిపి కార్యదర్శి గా నియమక పత్రాన్ని ఎమ్మెల్యే సుధీర్ రెడ్డి శనివారం అందజేశారు. ఈ సందర్భంగా నియమితులైన వీర భాస్కర్ రెడ్డి మాట్లాడుతూ ఎంపీ వైఎస్ అవినాష్ రెడ్డి, ఎమ్మెల్యే డాక్టర్ మూలేసుధీర్‌రెడ్డినాపైనమ్మకంతో నామీద ఉంచిన ఈ పదవిని దుర్వినియోగం చేయకుండా ప్రతి ఒక్క కార్యకర్తకు అండగా నిలిచి, ప్రభుత్వం ప్రవేశపెట్టి ప్రతి పథకాన్ని ప్రజలకు చేరవేసే దానికి, పార్టీ ఉన్నతికి తన వంతు కృషి చేస్తానని ఎంపీకి ఎమ్మెల్యేకి కృతజ్ఞతలు తెలిపారు. ఈ నియామకానికి కృషి చేసిన కడప పార్లమెంట్ అధ్యక్షుడు మరియు కడప నగర మేయర్ సురేష్ బాబుకు,ఈపదవిరావడానికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు తెలుపుతూ నగరంలోని వైఎస్సార్సీపీ కార్యాలయంలో ఎమ్మెల్యే డాక్టర్ సుధీర్ రెడ్డికి, జడ్పిటిసి సభ్యులు తమ్మిశెట్టి బాలయ్యకు శాలువాలతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఘనంగా సరస్వతీ పుత్రుడు డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలు



**– విజయభారతి అధినేతకు శుభాకాంక్షలు వెల్లువ**

**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** విజయభారతి విద్యా సంస్థల అధినేత డాక్టర్ ఎన్.సేతు జన్మదిన వేడుకలను స్థానిక విజయ భారతి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ నందు శుక్రవారం ఘనంగా జరిగాయి.కుల,మతరాజకీయాలకతీతంగా చేసు కొన్న పుట్టినరోజు వేడుకలకు వివిధ పార్టీలు నాయకులు, ప్రజా సంఘాల ప్రతినిధులు, విద్యా ర్థుల తల్లి తండ్రులు, పుర ప్రముఖులు హాజరై పుష్పగుచ్చాలు అంది ంచి, దుశ్శాలువ, పూమాల లతో సన్మా నించి జన్మదిన శుభాకాంక్షలు తెలియ జేశారు.అలాగే కుటుంబ సభ్యులు, ఆత్మీయులు, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు,వారి తల్లిదండ్రులు మధ్య కేక్ కట్ చేసి పంచి పెట్టి వారి అభిమానాన్ని చురగొన్నారు.ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ పేద విద్యార్థుల,విద్యాప్రదాత సేతు అనికితాబు నిచ్చారు. పండగవాతావరణంలో అయ నజన్మ దినంజరుపుకోవడం ఎంతో సంతో షంగా ఉంద న్నారు.మానవత్వం కలిగిన మంచి మనిషిగా భవిష్యత్తులోమరెన్నో పుట్టిన రోజు వేడుకలను జరుపు కోవాలని ఆకాంక్షిం చారు. అలాగేఉన్నత పదవులను అలంకరించి ఆదర్శంగా నిలవాలని కోరారు.అనంతరం డాక్టర్ సేతు స్పం దిస్తూ తన జన్మదినవేడుకలకుహాజరై ఆశీర్వది ంచి అభిమా నాన్నిచాటిచెప్పి శుభాకాంక్షలు తెలి యజేసిన ప్రతి ఒక్కరికికృతజ్ఞతలుతెలిపారు.పాఠశాల విద్యా ర్థులు,ఉపాధ్యాయులు,సిబ్బంది, తల్లిదం డ్రులు, పూర్వపు విద్యార్థులు పాల్గొన్నారు.

# పోలీసులపై దాడి కేసులో ముద్దాయిల అరెస్టు

**– పులివెందుల రూరల్ సీఐ బాల మద్దిలేటి**



**సింహాద్రిపురం మేజర్ న్యూస్ :** అక్టోబర్ ఆరవ తేదీ అర్ధరాత్రి అంకాలమ్మ గూడూరు వద్ద పోలీసుల తనిఖీ సందర్భంగా పోలీసులపై దాడి చేసిన కేసులో ముద్దాయిలను అదుపులోనికి తీసుకోవడం జరిగిందని పులివెందుల రూరల్ సీఐ బాల మద్దిలేటి పేర్కొన్నారు. శనివారం స్థానిక అర్బన్ స్టేషన్ నందు ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ అక్టోబర్ ఆరవ తేదీ అర్ధరాత్రి అనుమానాస్పదంగా పట్టణంలో సంచరిస్తున్నటువంటి స్కార్పియోను గుర్తించినటువంటి పోలీస్ సిబ్బంది వారినిపట్టుకునిప్రయత్నంలో నిందితులుచాకచక్యంగాప్రయత్నించి పార్న పల్లె రింగ్ రోడ్డు ద్వారా ఎర్రం రెడ్డి పల్లె గ్రామం నుండి అంకాలమ్మ గూడూరుకు చేరుకున్నటు వంటి నిందితులను పోలీసులు ఆపే ప్రయత్నం చేయగా పోలీస్ సిబ్బందిపై దాడి చేసి పారిపోగా సింహాద్రిపురం పోలీస్ స్టేషన్ నందు కేసు నమోదు కాగావిచారణ జరిగినటువంటి సిబ్బంది శనివారం లోమడ ముసలయ్య సాకే సూరి సాకే మహేష్ అనునిందితులనుబలపనూరు ప్రాంతంలో అదుపు లోనికితీసుకొనివారినుండి మోటార్ కేబుల్ వైర్లను, బ్లాక్ , నగదు దాడికి ఉపయోగించి నటువంటి రాళ్లనుస్వాధీనంచేసుకోవడం జరిగిందని తెలియ జేశారు.ఈకార్యక్రమంలోలింగాల ఎస్సై రవి కుమార్,తొండూరుఎస్సైహనుమంతు, సింహాద్రి పురంఎస్ఐ,ఇతరసిబ్బందితదితరులు పాల్గొన్నారు.

# జైలుకు బెయిల్‌కు వైసీపీ పార్టీకి సంబంధం లేదు

**చంద్రబాబు తన నిర్దోషిత్వాన్ని కోర్టులో నిరూపించుకోవాలి – బీటెక్ రవి ఆరోపణలు అర్థరహితం**



**పులివెందుల మేజర్‌న్యూస్ :** మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుతన నిర్దోషిత్వాన్ని కోర్టులో నిరూపించుకోవాలని, జైలుకు బెయిల్ కు సంబంధించి నటువంటి విషయాల్లో వైసిపి పార్టీకి సంబంధం లేదని, బీటెక్ రవి అర్థరహిత ఆరో పణలు మానుకోవాలని వైసీపీ నాయకులు తెలియ జేశారు. శనివారం స్థానిక వైయస్ మనోహర్ రెడ్డి కార్యాలయము నందు మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసినటువంటి విలేకరుల సమావేశంలో బీటెక్ రవి విమర్శలపై ధ్వజముత్తారు. ఈ సందర్భంగా వారు మాటా్లడుతూ చంద్రబాబు నాయుడు కుటుంబ సభ్యులు ఎమోషనల్ బ్లాక్ మెయిల్ ను మానుకోవాలని, అనారోగ్య సమస్యల తోనే వైయస్ భాస్కర్ రెడ్డికి బెయిలు పొందారని అందుకు ఆయన తీసుకుంటున్నటువంటి చికిత్సలే ప్రామాణికమని, అంతేకానీ చంద్రబాబు తన నిర్దోషిత్వాన్నికోర్టులో నిరూపించుకోవాలని, ఆరోగ్య సమస్యలు అయితే వైద్య బృందం ఇచ్చే హెల్త్ బులిటెన్ ద్వారా న్యాయ మూర్తులకు విన్నవిం చుకుని బెయిల్ పొంద వచ్చునని ఇది మాత్రమే బెయిల్ పొందేందుకు మార్గము అని అలా కాకుండాఎదుటివారిపై నిందలు వేస్తూ బీటెక్ రవి చేస్తున్నటువంటి ఆరో పణలు అర్థం లేనివని మా నాయకుడు జగన్మోహన్ రెడ్డి జైల్లో ఉంటే ఏనాడూ ఇలాంటి ఆరోపణలను ఏ నాయకుడు ఆరోపించలేదని కావున టిడిపి నాయకులు ఇలాంటి అర్థరహిత ఆరోపణలు మానుకొని ప్రజా సమస్యలపై దృష్టి సారిస్తే రానున్న కాలంలో కొద్దో గొప్పో ప్రజల మన్ననలను పొందగలరని లేనిచో మరింతచులకనఅవుతారని వారు తెలియ జేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, మార్కెట్‌యార్డ్ చైర్మన్ చిన్నప్ప, సివిల్ సప్లై డైరెక్టర్ గంగాధర్‌రెడ్డి,కౌన్సిలర్‌కిషోర్ డానియల్, పద్మనాభ రెడ్డి,చంద్రమౌళి, సంపత్ తదితరులు పాల్గొన్నారు.

# క్రమశిక్షణ,విలువలు కలిగిన పార్టీ బీజేపి

**– పార్టీని దెబ్బతీసే ఆరోపణలు చేస్తే సహించేది లేదు – భాజపా జిల్లా ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్,ఆకుల కృష్ణమూర్తి**



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** భారతీయ జనతా పార్టీకి చెందిన ఓ మహిళా నాయకురాలు శుక్ర వారం మదనపల్లె ప్రెస్ క్లబ్ నందు చేసిన ఆరోపణలను ఆపార్టీ అన్నమయ్య జిల్లా కమిటీ ప్రతినిధులు సీనియర్ నాయకులు తీవ్రంగా ఖండించారు.శనివారం స్థానిక ప్రెస్ క్లబ్ నందు జరిగిన విలేకరుల సమావేశానికి అన్నమయ్య జిల్లా బిజెపి ప్రధాన కార్యదర్శులు యల్లంపల్లి ప్రశాంత్, ఆకుల కృష్ణమూర్తి,బిజెపి ఎస్టి మోర్చా రాజంపేట అధ్యక్షులు పిల్ల స్వామి నాయక్,బిజెపి మైనారిటీ నాయకులు డాక్టర్ అజ్మతుల్లా ఖాన్,సీనియర్ నాయకుడు జె.కె.వర్మ, బర్నేపల్లి రవి కుమార్, కొరముట్ల వెంకటేష్, నిమ్మన పల్లి భాస్కర్ రెడ్డి,చెం బకూరు కృష్ణమూర్తి, మోహన్ శంకర్ చింతకా యల,గల్లా భాస్కర్,బాల సుబ్రమణ్యం యాదవ్ తదితరులు హాజర య్యారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ బిజెపి పార్టీలో మహిళ లకు సముచిత స్థానం కల్పిస్తోందన్నారు.బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలిగా పురంధరేశ్వరిని నియమిం చడమే ఎందుకు నిదర్శనమన్నారు.తమపై చేసిన అసత్య ఆరో పణలపై బహిరంగంగా క్షమాపణ చెప్పాలని లేని పక్షంలో కోర్టులో పరువు నష్టం దావా వేస్తామని హెచ్చరించారు.అంతే కాకుండా పార్టీ క్రమశిక్షణ విభాగానికి పిర్యాదు చెస్తామని చెప్పారు.పార్టీ అభివృద్ధి కోసం గడిచిన మూడు దశాబ్దాలకుపైగా సిద్ధాంతాలకు లోబడి సేవలు అందిస్తూఉన్నామని ప్రకటించారు.అంతే కాకుండా పార్టీకి అందించిన సేవలకుగాను అప్పగించిన బాధ్యతలు సమర్థవం తంగా నిర్వహించినందుకు అన్నమయ్య జిల్లా నూతన కమిటీలో అవకాశాలు వచ్చాయని గుర్తు చేశారు.పార్టీలో బాధ్యతలు నిర్వహించే ప్రతి ఒక్కరు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి ఉండాల్సిం దేనని స్పష్టం చేశారు.తాము అనేక పర్యాయాలు పార్టీ నిర్ణయాలకు కట్టుబడి సేవలు అందించడం జరిగిందని,అయితే వ్యక్తి గతంగా ఆరోపణలు చేయడం దురదృష్టకరమ న్నారు.గతంలో వచ్చిన అవకాశాలు పార్టీ నిర్ణ యాలు మేరకు తృణప్రా యంగా వదిలి వేయడం జరిగిందన్నారు.తమ ఎదుగుదలను చూసి ఓర్వలేక నీచమైన రాజకీయాలు చేస్తే ఉపేక్షించబోమన్నారు. పార్టీలోఅందరూక్రమశిక్షణ,సిద్ధాంతాలకు కట్టుబడి ఉండాలని అతిక్రమిస్తే చర్యలు ఉంటాయన్నారు.

# లాడ్జిలలో విస్తృత తనిఖీలు



**మదనపల్లి క్రైమ్ మేజర్‌న్యూస్ :** మదనపల్లిలోని లాడ్జిలను శనివారం పోలీ సులు విస్తృతంగా తనిఖీ చేశారు. ఇండియా పాకిస్తాన్ క్రికెట్ మ్యాచ్ ఆడు తున్న నేపథ్యంలో జిల్లా ఎస్పీ కృష్ణారావు ఆదేశాలతో పాటు డిఎస్పీ కేసప్ప కు లాడ్జిలు కేంద్రంగా గ్యాంబ్లింగ్, క్రికెట్ బెట్టింగులు ఆడుతున్నట్లు సమా చారం రావడంతోఈ దాడులు నిర్వహించినట్లు డీఎస్పీ కేశప్ప మీడియాకు తెలిపారు. ఈ సందర్భంగా డి.ఎస్.పి మాట్లాడుతూ కొందరి యువతతో పాటు మరి కొందరు జూదరులు లాడ్జిలను ఆవాసాలుగా మార్చుకొని అక్కడే ఉంటూ పెద్ద ఎత్తునపేకాట,బెట్టింగ్‌లు ఆడుతున్నారని చెప్పారు. ఈ నేపథ్యంలో అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు వన్ టౌన్ టూ టౌన్ రూరల్ పోలీసులతో కలసి పట్టణంలోని అన్ని లాడ్జిలను ఏకకాలంలో సోదాలు చేపట్టి తనిఖీలు నిర్వహించామన్నారు. అయితే ఎవరు గానీ పట్టుబడ లేదని పేర్కొన్నారు. క్రికెట్‌బెట్టింగ్,జూదాలుఆడుతున్నట్లుసమాచారంతెలిసిన వాళ్లు 9440796740, 9440796739, 9440796741, 9440796738, 9440796743, 9440796742 లకు సమాచారం తెలియజేస్తే వారి పేర్లను గోపిగా ఉంచి నిందితులను పట్టుకుని కచ్చితంగా ఇస్తామని డిఎస్పి హెచ్చరించారు.

# రాబోవు రోజుల ఎలా చేయాలి

**కార్యకర్తలతో సమావేశంలో భూపేష్ రెడ్డి**



**యర్రగుంట్ల మేజర్ న్యూస్ :** నగరంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో శనివారం నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమా వేశంలో భూపేష్ సుబ్బరామిరెడ్డి రెడ్డి కార్యకర్తలతో వారి అభిప్రాయాలను సేకరిస్తూ అనంతరం భూపేష్ (సుబ్బరామిరెడ్డి) రెడ్డి మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టుకు నిరసనగా రాబోవు రోజుల్లో ఎలా చేయాలి, బాబుతో నేను అనే కార్యక్రమాన్ని ఇంటింటికి తిరిగి బాబు అక్రమ అరెస్టును వివరించాలని, అలాగే తెలుగుదేశం పార్టీ ప్రవేశపెట్టిన మినీ మేనిఫెస్టోను ప్రతిఒక్కరికివివరించాలని, కార్యకర్తలకు, నాయకులకు దిశా నిర్దేశం చేశారు. కార్యక్రమంలోటిడిపిమండలఇన్చార్జిజయరాంరెడ్డి మండలంలోని తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు దేవగుడి కుటుంబ అభిమానులు పాల్గొన్నారు.

# బాల్య వివాహాల నిర్మూలనపై అవగాహన కార్యక్రమం

**మైదుకూరు మేజర్ న్యూస్ :** బాల్య వివాహాల నిర్మూలన పై మండలంలోని మైదుకూరు సెక్టార్, సర్వాయపల్లి సచివాలయం పరిధిలోని సాయినాథపురం అంగన్వాడి కేంద్రంలో శుక్రవారం బాల్య వివాహల నిర్మూలనల పై అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఐసిడిఎస్ సూపర్వైజర్ జె.ప్రశాంతి మాట్లాడుతూ అమ్మయికి 18 సం వయస్సు లోపు, అబ్బాయికి 21 సంవత్సరాల వయసులోపు వివాహం జరపటం వలన జరిగే అనర్థాల గురించి వివరించడం జరిగింది. బాల్య వివాహం జరుగుతున్న సమాచారం ఎవరి దృష్టికైనా వస్తే వారి గురించి చైల్డ్ హెల్ప్ లైన్ 1098కి కాల్ చేసిపై అధికారులకు సమాచారం అందించాలన్నారు. లేదా అంగన్ వాడి కార్యకర్తకు తెలియజేయ వలసిందిగా కోరారు. ఈ సందర్భంగా మహిళా పోలీసు రజియా మాట్లాడుతు బాల్యవివాహం జరిపించిన వారందరికి బాల్య వివాహ నిర్మూలన చట్టం 2006 ప్రకారం 2 ఏళ్ళ జైలు శిక్ష లేదా లక్ష రూపాయల జరిమానాలేదా రెండు విధించిబడతాయని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో సాయినాథపురం–2అంగన్ వాడీ కార్యకర్త రాజేశ్వరి, మహిళలు పాల్గొన్నారు.



# లలిత పరమేశ్వరి దేవికి దసరా ఉత్సవాలు

### జయ వారాహి ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఏర్పాట్లు..



**కమలాపురం మేజర్‌న్యూస్:** నియోజకవర్గమైన కమలాపురం పట్టణంలో వెలిసి ఉన్న శ్రీ లలిత పరమేశ్వరి దేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో ప్రజలు పాల్గొనాలని జయ వారాహి ఫౌండేషన్ అధ్యక్షులు కాశిభట్ల సత్య సాయినాథ్ శర్మ పిలుపునిచ్చారు, ఈ దసరా ఉత్సవాలను తొమ్మిది రోజులు పాటు అంగరంగ వైభవంగా నిర్వహిస్తామన్నారు, శ్రీ అయ్యప్ప స్వామి దేవాలయం నందు శ్రీ లలిత పరమేశ్వరి దేవి అమ్మవారు 15న ఆదివారం నుంచి పూజా కార్యక్రమాలు ప్రారంభమవుతాయి అన్నారు, గంగా నయనం శ్రీ మహాగణపతి పూజ అనంతరం రుద్రాభిషేకం శ్రీ దుర్గా సప్తశతి రాత్రి బాలా త్రిపుర సుందరి దేవి అలంకారంలో అమ్మవారు దర్శనం ఇస్తారు 16న సోమవారం రాత్రి శ్రీ రాజరాజేశ్వరి దేవి అలంకారం రాత్రి దీక్ష హెూమం 17న మంగళవారం రాత్రి శ్రీ భవానీ దేవి అలంకారం 18న బుధవారం రాత్రి శ్రీ అన్నపూర్ణ దేవి అలంకారం 19న గురువారం రాత్రి శ్రీ గాయత్రీ దేవి అలంకారం 20నశు క్రవారం రాత్రి శ్రీ సరస్వతి దేవి అలంకారం 21న శనివారం రాత్రి శ్రీ గజలక్ష్మి దేవి అలంకారం. 22న ఆదివారం దుర్గాష్టమి రుద్రాభిషేకం మధ్యాహ్నం అన్నదానం రాత్రి శ్రీ మహిషాసుర మర్ధిని దేవి అలంకారం. అదే రోజు రాత్రి జి సరిగమప ఏ హెచ్ ఏ ఇండియన్ ఐ డాల్ సింగర్స్ చే సంగీత విభావరి ఈటీవీ డీ వారిచే నృత్య ప్రదర్శన ఉంటుందన్నారు 23న సోమవారం విజయదశమి రోజున శ్రీ దుర్గా దేవి అలంకారం మధ్యాహ్నం రెండు గంటలకు సెమీ దర్శనం మూడు గంటల నుండి అయ్యప్ప స్వామి దేవాలయం వద్ద నుండి పెద్ద ఎత్తున బాణాసంచా కేరళ వాయిద్యాలతో గ్రామోత్సవం ప్రారంభమ వుతుందన్నారు, ఈ బ్రహ్మోత్సవం పట్టణంలోని పాతబ్యాంకుపడమరవీధి బస్టాండు శ్రీ ఆంజనేయ స్వామి గుడి తెలుగు వీధి గ్రామ చావిడి ఆర్ఎస్ మెయిన్ రోడ్డు గుండా అప్పయ్య పల్లె క్రాస్ రోడ్డు వరకు జరుగుతుందన్నారు, తదనంతరం శ్రీ దుర్గా దేవి నిమజ్జనం కార్యక్రమం ఉంటుందన్నారు..

# చంద్రబాబును దూరం చేసేందుకే జగన్ కుట్ర

### – రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లపోతుల నాగరాజు డిమాండ్



**ప్రొద్దుటూరు మేజర్ న్యూస్:** జాతీయ అధ్యక్షులు చంద్రబాబు పై అక్రమ కేసులు బనాయించి 34 రోజులుగా జైలుకే పరిమితం చేసి కనీస సౌకర్యాలు కల్పించకుండా ప్రజా క్షేత్రానికి చంద్రబాబును దూరం చేసేందుకే జగన్ కుట్ర చేస్తున్నారని తక్షణమే చంద్రబాబు సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ కి తరలించి మెరుగైన వైద్యం అందించాలని రాష్ట్ర తెలుగు యువత అధికార ప్రతినిధి నల్లబోతుల నాగరాజు డిమాండ్ చేశారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ క్రమశిక్షణతో కూడిన ఆహారపు అలవాట్లు కలిగిన చంద్రబాబుఆరోగ్యపరంగా దెబ్బ కొట్టే ప్రయ త్నంలో జగన్ కుట్ర చేస్తున్నారని ఆయన అబి. ప్రాయ పడ్డారు. రాజమండ్రిలో వాతావరణ మార్పుల వల్ల చంద్రబాబు డి హైడ్రేషన్ గురి అయ్యేంత వరకు వైద్యంఎందుకుఅందించలేదో స్పష్టం చేయాలన్నారు. దీన్ని బట్టి చూస్తుంటే తాడేపల్లి ప్యాలెస్ డైరెక్షన్లో ఇదంతా జరుగుతుందని చంద్రబాబు పై తప్పుడు నివేదికల మర్మం కూడా తెలపాలున్నారు. చంద్రబాబు హెల్త్ రిపోర్టును వైద్యులు ఇవ్వాల్సింది పోయి జైలు డీజీపీ, ఇప్పటికైనా చంద్రబాబు ను తక్షణమే సూపర్ స్పెషాలిటీ తరలించి మెరుగైన వైద్యం అందించాలని డిమాండ్ చేశారు. చంద్రబాబునాయుడు కి ఎటువంటి హాని జరిగిన దానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోతెలుగుయువతకడప జిల్లా కార్యదర్శి యమ్మనూరుఆంజనేయులు,తెలుగుయువత పట్టణ ఉపాధ్యక్షుడు సునీల్ రెడ్డి, కార్యదర్శి పల్లా సాయి రాం, హర్ష రెడ్డి, అల్తాఫ్ తదితరులు పాల్గొన్నారు

# హిందూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలి

### – మార్కెట్ యార్డ్ చైర్మెన్ విశ్వనాథరెడ్డి, మాజీ చైర్మన్ రమేష్ రెడ్డి



**రామాపురం మేజర్ న్యూస్ :** హిందూ సనాతన ధర్మాన్ని ప్రతి ఒక్కరు కాపాడాలని లక్కిరెడ్డిపల్లి మార్కెట్ యార్డు చైర్మెన్ విశ్వనాథరెడ్డి, మాజీ మార్కెట్ యార్డు ఛైర్మెన్ రమేష్ రెడ్డి, సర్పంచ్ నాగభూషణరెడ్డిలు పేర్కొన్నారు. మండల కేంద్రమైన రామాపురంలోని హరిహరాలయం వద్ద శనివారం విశ్వహిందూపరిషత్ రథయాత్రను వారు ప్రారంభించారు. ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ హిందూ సనాతన ధర్మాలను ప్రతి ఒక్కరు ఆచరించాలని, అన్ని ప్రాంతాల్లోని దేవాలయాలను హరినామ కీర్తనలు ఆలపించాలని భక్తులకు సూచించారు. ప్రజల్లో భక్తిభావం పెంపొందించాలన్నారు.హిందూదేవాలయాల అభివృద్ధికి, దూపదీప నైవేద్యాలకు,పురోహితులకుపారితోషికం. హరి నామ సంకీర్తనలు చేసే వారికి గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని సూచించారు. మూడు రోడ్ల కూడలి వరకు రథాన్ని ఊరేగింపుగా తీసుకెళ్లి అక్కడ భజన కార్య క్రమాలను నిర్వహించారు. ఈ రథ యాత్ర మండల పరిధిలోని గువ్వలచెరువు, చిట్టూరు తదితర ప్రాంతాల్లో కొనసాగింది. రాచపల్లె గ్రామంలోని కొవ్వూరు వాండ్ల పల్లెవద్ద అన్నదానం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో జడ్పీటిసిసభ్యులురమణ,సహకార సంఘం అధ్యక్షులు పెద్దిరెడ్డి ఆదినారాయణరెడ్డి, కిరణ్ కుమార్, వీరారెడ్డి భాస్కరరెడ్డి, దామోదర్ నాయుడు, ప్రసాద్ రెడ్డి, అంజనారెడ్డి, క్వారి భాస్కరరెడ్డి. విహెచ్చి నేతలు, భజన బృంధ సభ్యులు పాల్గొన్నారు.

# మానవ అక్రమ రవాణా నిర్మూలనకై స్వేచ్ఛ కోసం నడక

### – ర్యాలీని ప్రారంభించిన న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్




**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మూమెంట్ ఇండియా సౌజన్యంతో గ్రామజ్యోతి సొసైటీ ఆధ్వర్యంలో వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమాన్ని అక్టోబర్ 14వ తేదీ స్వేచ్ఛ కోసం నడక అనే బృహత్తర సైలెంట్ వాక్కును జిఆర్టి హైస్కూల్ నందు జరిగిన కార్యక్రమానికి న్యాయమూర్తి వెంకటేశ్వర్లు నాయక్,ఆర్డీఓ మురళి డిఎస్పి కేశప్ప,వన్ టౌన్ సిఐ మహబూబ్ బాషా,గ్రామ జ్యోతి సొసైటీ డైరెక్టర్ బి.సుభద్రలు హాజరైయ్యారు.వాక్ ఫర్ ఫ్రీడమ్ కార్యక్రమం ముఖ్య ఉద్దేశాన్ని పిల్లలకు అవగాహన కల్పిస్తూ పెద్దఎత్తున చేపట్టిన ర్యాలీని న్యాయమూర్తి జెండా ఊపి ప్రారంభించారు.స్థానిక జిఆర్టి హైస్కూల్ నుండి ప్రారంభమైన ర్యాలీ బెంగళూరు బస్టాండ్, టౌన్ బ్యాంక్ సర్కిల్,ఆర్టీసీ బస్టాండ్ మీదుగా జడ్పీ హైస్కూల్ వరకు కొనసాగింది.ఈ కార్యక్రమానికి విశ్వం డిగ్రీ కళాశాల,బి.టి.డిగ్రీ కళాశాల,ఉమెన్స్ డిగ్రీకాలేజ్,గుడ్ విల్ కంప్యూటర్స్,జడ్పీ హైస్కూల్, వెలుగు పాఠశాల,జిఆర్టి స్కూల్ నుండి సుమారు 1200 మంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు. మానవఅక్రమరవాణానుండి అరికట్టడమే లక్ష్యంగా వాక్ ఫర్ ఫ్రీడమ్ ను ర్యాలీ నిర్వహిం చారు.స్వేచ్ఛ కోసం నడక కార్యక్రమానికి హెచ్ఓడి ఆఫ్ కామర్స్ లక్ష్మీనారాయణ, వై.ఎస్.ము నిరత్నం, విఎస్ఆర్ గ్రాండ్ సుధాకర్ రెడ్డి,వెలుగు ఉదయ మోహన్ రెడ్డి,గుడ్ విల్ కంప్యూటర్స్ అజయ్,వన్ టౌన్ ఎస్ఐ హరిహర ప్రసాద్,ఉమెన్ డిగ్రీ కాలేజీ వనజ,హెడ్ కానిస్టేబుల్ రామ్మూర్తి, వెలుగు స్కూల్ భాగ్యలక్ష్మి,జిఆర్టి స్కూల్ జగన్, పియర్స్ పసల సతీష్ తదితరులు హాజర య్యారు.ఇది బానిసత్వం లేని,మానవ అక్రమ రవాణా జీవితాలను నాశనం చేస్తున్న స్వేచ్ఛకు అంతిమ గెలుపు ఉంటుందని వక్తలు పేర్కొన్నారు. ఇప్పటికి 27.6 మిలియన్ల బలవంతపు శ్రమతో ఉన్నారని,ఇందులో 6.3 మిలియన్ మిలియన్లు బలవంతపు వాణిజ్య లైంగిక దోపిడీకి గురవుతున్నారన్నారు.మానవ అక్రమ రవాణా బాధితుల్లో ప్రపంచ వ్యాప్తంగా గుర్తించబడిన ప్రతి మూడు మంది బాధితుల్లో ఒకరు చిన్నారులే ఉన్నారన్నారు.బాలికలు ప్రధానంగా లైంగిక దోపిడీకి,అబ్బాయిలు బలవంతపు శ్రమ కొరకు వాడబడు తున్నారన్నారు.మానవ అక్రమ రవాణావెనుకసెక్స్,వెట్టిచాకరి అవయవాలు, గృహ హింస,బలవంతపు వివాహం,బానిసత్వం మొదలైన వాటి కోసం దోపిడీ చేస్తున్నారని వివరించారు.

# పంచాయతీలో మౌలిక సదుపాయాల కల్పనకు పెద్దపీట

### – కొత్తఇండ్లు సర్పంచ్ షేక్ అసియా బేగం వెల్లడి



**మదనపల్లె,మేజర్‌న్యూస్ :** మదనపల్లె రూరల్ మండలం,కొత్తిండ్లు గ్రామ పంచాయతీలో ప్రజలకు మోలిక సదుపాయాల కల్పనలో భాగంగా సిమెంట్ మురుగునీటి కాలువల నిర్మాణం చేపట్టడం జరిగిందని సర్పంచ్ షేక్ అసియా బేగం అన్నారు.సర్పంచ్ ఆదేశాలతో ఆమె కుమారుడు షేక్ ఇర్ఫాన్ ఆధ్వర్యంలో స్థానిక ప్రజల అభిష్టం మేరకు ఎన్నో ఏళ్లుగా పెండింగ్ ఉన్న మురికినీటి సమస్యను పరిష్కరించడం జరిగింది.అంతేకాకుండా గత రెండు సంవత్సరాలుగా అనేక అభివృద్ధి పనులు గ్రామ పంచాయతీలో చేపట్టి ఆదర్శంగా నిలిచామని తెలిపారు.మరిన్ని అభివృద్ధి పనుల ప్రతిపాదనలు పురోగతిలో ఉన్నాయని అవి కూడా తొందరలోనే కార్యరూపం దాల్చుతాయని పేర్కొన్నారు.మునిసిపాలిటీకి సరిహద్దులో వున్న గ్రామ పంచాయతీని అన్నివిధాలుగా అభివృద్ధి చేసే దిశగా కృషి చేస్తున్నట్లు సర్పంచ్ తెలిపారు.

# ఆంత్రాక్స్‌తో గొర్రెలు మృతి...



ఆంత్రాక్స్ వ్యాధితో మృతి చెందిన గొర్రె

**తంబళ్లపల్లి, మేజర్‌న్యూస్ :** తంబళ్లపల్లి మండలం జుంజురపెంట పంచాయతీ గంజికుంట వారిపల్లె లో ఆంత్రాక్స్ వ్యాధి ప్రబలి13 గొర్రెలు మృతి చెందాయి. శనివారం రాత్రి గొర్రెల కాపరి దేవాకు చెందిన నాలుగు గొర్రెలు, వెంకట రమణ కు చెందిన ఆరు గొర్రెలు, విశ్వనాధ్‌కి చెందిన మూడు గొర్రెలు హఠా త్తుగా ముక్కు, మూత్రశయం నుండి విప రీతంగా రక్తస్రావమై అక్కడికక్కడే మృత్యు వాత పడ్డాయి. ఇంకా పలు గొర్రెలు అస్వస్థతకు చేరుకున్నాయి. గొర్రెలు మృత్యు వాత పడటంతో గొర్రెల కాపరుల కుటుంబాలు తమ జీవనాధారమైన గొర్రెలు మృతి చెంది తమ కుటుంబాలు ఆశ్రయం కోల్పోయినట్లు లబోదిబోమన్నారు. గత ఏడాది సైతం ఆంత్రాక్స్ వ్యాధి ప్రబలి పలు గొర్రెలు మృతి చెంది తీవ్ర నష్టం జరిగింది. ప్రభుత్వం వెంటనే స్పందించి గంజికుంటపల్లిలోపశువైద్యశిబిరాన్ని ఏర్పాటు చేసి అందించాలని అదేవిధంగా గొర్రెలు నష్టపోయిన రైతులను ఆర్థికంగా ఆదుకోవాలని స్థానిక ప్రజలు కోరుతున్నారు.

# శ్రీశ్రీశ్రీ మారెమ్మ తల్లి గుడికి విరాళం

### విరాళాన్ని అందజేసిన మహేశ్వర్ రెడ్డి ( ముడుకు బాబు రెడ్డి )

**సుండుపల్లె మేజర్‌న్యూస్ :** సుండుపల్లి మండలం మాచిరెడ్డి గారి పల్లి పంచాయితీలో వాయులొడ్డు బిడికి నడిబొడ్డున వెలసిన మారెమ్మ తల్లి గుడికి రంగులు వేయించడానికి రాజంపేట శాసనసభ్యులు మేడ వెంకట మల్లి కార్జున్ రెడ్డి అరవై వేల రూపాయలు విరాళం ఇచ్చి ఊరి ప్రజల మధ్య గుడి ధర్మకర్తలకు ఇవ్వమని అదే గ్రామపంచాయతీకి చెందిన మహేశ్వర్ రెడ్డి( బాబు రెడ్డి)కి శుక్రవారం రోజు ఇవ్వడం జరిగిందని ఎమ్మెల్యే ఇచ్చిన 60 వేల రూపాయలవిరాళాన్నిశనివారంఉదయం గుడి ప్రాంగణంలో ధర్మకర్తలకు ప్రజలకుఅందజేయడంజరిగింది.అనంతరంవిరాళాన్నిఅందించిన మంచి మనసున్ననేతశాసనసభ్యులుమేడమల్లికార్జున్‌రెడ్డికిమారెమ్మతల్లి ఆశీస్సులు ఎల్లవేళలాఉండాలని,మళ్లీఎమ్మెల్యేగాగెలవాలని,అలాంటివ్యక్తికిమేముఎప్పుడూ తోడుగాఉండాలనిమహేశ్వర్‌రెడ్డి(ముడుకుబాబురెడ్డి)మారెమ్మతల్లిని ప్రార్థించారు.



# భూ కబ్జాలను అరికట్టడంలో అధికారుల వైఫల్యం...సీపీఐ



**బి. కొత్తకోట, మేజర్ న్యూస్ :** బి కొత్తకోట నగర పంచాయతీలో భూకబ్జాలను అరికట్టడంలో అధికారుల వైఫల్యమేనని తంబళ్లపల్లె నియోజకవర్గ సీపీఐ కార్యదర్శి మనోహర్ రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బి. కొత్తకోట పట్టణ సమీపంలోని బీరంగి గ్రామం సర్వేనెంబర్ 58/1, 58/2 ల నందు పెయింటర్స్ కాలనీ, ఆదర్శ పాఠశాల, బీసీ భవన్ తదితరుల కమ్యూనిటీ పర్పస్ కొరకు ఖాళీగా ఉంచిన ప్రభుత్వ భూమిని కొందరు కబ్జాదారులు, మండల రెవెన్యూ అధికారుల సహకారంతో రాత్రికి రాత్రే జేసీబీల ద్వారా చదును చేయించుకుని అక్రమ నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో నిరసనలు తెలియజేసి మెమొరాండం సమర్పించిన తర్వాత, స్వయంగా సదరు కబ్జాలను పరిశీలించిన మండల తహసీల్దార్ మరియు కిందిస్థాయి సిబ్బంది,సదరు కబ్జాలను తొలగించి ప్రభుత్వ భూమిని కాపాడడంలో శ్రద్ధ చూపకపోగా, సదరు కబ్జాదారుల నిర్మాణాలకు ప్రోత్సహిస్తున్నందుకు నిరసనగా సోమవారం స్థానిక మండల తహసీల్దార్ కార్యాలయం ఎదుట, ఇతర ప్రజా సంఘాలను కలుపుకొని పెద్ద ఎత్తున ధర్నా నిర్వహిస్తున్నామని ఆయన తెలియజేశారు. శనివారం ఉదయం కబ్జాలకు గురైన భూముల వద్ద, అధికారుల కోసం వేచి ఉన్న సీపీఐ నాయకులు విలేకరులతో మాట్లాడుతూ తమ నిరసన సందర్భంగా శనివారం సర్వేయర్స్ ద్వారా సదరు కబ్జాల స్థలాలను కొలిపించి, కబ్జాదారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటానని,సదరు కబ్జాల అక్రమ నిర్మాణాలను పూర్తిగా తొలగిం చేస్తానని మండలతహసీల్దార్ హామీ ఇచ్చారని, అయితే ఇచ్చిన హామీ మేరకు ఏమాత్రం చర్యలు తీసుకోకుండాకబ్జాదారుల అక్రమ నిర్మాణాలకు సహకరిస్తున్నారని, ఆరోపించారు. నిర్మాణాలు రాత్రికి రాత్రే జరిగి పోతున్నాయని వాపోయారు. అధికారుల నిర్లక్ష్య వైఖరికి నిరసనగానే ధర్నా కార్యక్రమం చేపడుతున్నామని,ఈ యొక్క కార్యక్రమానికి కార్మికులు,బీసీ సంఘాల నాయకులు, ఆదర్శ పాఠశాల విద్యార్థుల తల్లితండ్రులు అందరూ పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఐ, పెయింటర్స్‌యూనియన్‌మండల నాయకులు జి. రఘు నాథ్, ఎం.అష్రఫ్ అల్లి, ఎస్.తంబయ్యశెట్టి,కే. ఆదినారాయణ, జి.రమేష్, పూసల రమణ,కే.కృష్ణ,బి. నర్సింహులు ,రెడ్డప్ప, తదితరులు పాల్గొన్నారు.


# విలేఖరులు కావలెను

17 సంవత్సరాలుగా వెలువడుతున్న ప్రముఖ తెలుగు దినపత్రికలో పనిచేయడానికి మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలో విలేఖరి, ఆర్.సి. ఇన్‌చార్జి, స్టాఫ్ రిపోర్టర్‌గా పని చేయడానికి వెంటనే దరఖాస్తు చేసుకోండి.

**కడప జిల్లా**
కడప నియోజకవర్గంలో
కడప సిటీ, క్రైం
టౌన్, అర్బన్
జమ్మలమడుగు నియోజకవర్గంలో
జమ్మలమడుగు అర్బన్,
మైలవరం,
పెద్దముడియం

ప్రొద్దుటూరు నియోజకవర్గంలో
ప్రొద్దుటూరు రూరల్, అర్బన్
మైదుకూరు నియోజకవర్గంలో
చాపాడు, ఖాజీపేట,
బీ మఠం
బద్వేలు నియోజకవర్గంలో
బద్వేలు ఆర్సీ ఇన్‌చార్జ్
బద్వేలు రూరల్. టౌన్,అర్బన్

**అన్నమయ్య జిల్లా**
రాయచోటిలో
రాయచోటి క్రైం, సంబేపల్లి
పీలేరు నియోజకవర్గంలో
గుర్రంకొండ
రాజంపేట నియోజకవర్గంలో
ఒంటిమిట్ట, వీరబల్లి
ఓబులవారిపల్లి, పెనగలూరు

మదనపల్లి నియోజకవర్గంలో
మదనపల్లి రూరల్, అర్బన్
తంబళ్లపల్లె నియోజకవర్గంలో
పిటియం, పెద్దమండ్యం
కడప వైఎస్సార్, అన్నమయ్య జిల్లాలలో అన్ని కేంద్రాల్లో పని చేయడానికి ఆసక్తి కలిగిన అనుభవజ్ఞులైన వారు సంప్రదించ వచ్చును.

సూర్య

యన్.ఆరీఫ్ అలి రీజినల్ మేనేజర్
ఇర్షాద్ బేగ్ బ్రాంచ్ మేనేజర్

సెల్ :
80740 10854
98854 04140
76720 42522


## నేటి నుండి దేవీ శరన్నవరాత్రులు



**గుర్రంకొండ మేజర్‌న్యూస్ :** అన్నమయ్య జిల్లా గుర్రంకొండ మం డలం చెర్లోపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ రెడ్డెమ్మ దేవత దేవస్థానము నందు నేటి నుండి తొమ్మిది రోజులు అనగా 15.10 .2023 ఆదివారము నుండి23.10.2023 సోమవారము వరకు దసరా శరన్నవ రాత్రులు అత్యంత వైభవంగా నిర్వహించ బడుననీ.ఈఓ మంజుల తెలిపారు. ప్రతిరోజు అమ్మవారు వివిధ అలంకరణలో దర్శనమిస్తారన్నారు. ప్రతి రోజు ఉదయం 9 గంట లకు శ్రీ అమ్మవారికి సామూహిక కుంకు మార్చన నిర్వహించబడును. ఆదివారము మాత్రం ఉదయం 7.00 గంటలకే కుంకుమార్చన నిర్వహించబడును. కావున భక్తాదులందరూ శ్రీ అమ్మవారిని దర్శించి పూజా కార్యక్రమాలలో పాల్గొని, అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆలయ ఈఓ మంజుల తెలియజేశారు.

## చల్లా ఆధ్వర్యంలో అన్నదానం



**ప్రొద్దుటూరు మేజర్‌న్యూస్ :** సీమాంధ్ర బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు, కృష్ణాలయం కమిటి చైర్మెన్ చల్లా రాజగోపాల్ యాదవ్ ఆధ్వర్యంలో పట్టణంలోని స్థానిక పాతబస్టాండ్ వద్ద శనివారం అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. పేద ప్రజల అన్నదాత, ఆత్మబంధు చల్లా రాజగోపాల్ అని పలువురు ఆశీర్వదిస్తున్నారు. దాదాపు 950 మందికి అన్నదానం కార్యక్రమం నిర్వహించినట్లు ఆయన తెలిపారు. పేద ప్రజల కడుపు నింపినపుడే తనకు తృప్తి ఉంటుందని ఆయన అన్నారు. అన్నం పరబ్రహ్మ స్వరూపం అని ప్రతి ఒక్కరు తమకు తోచినంత సహాయం చేయాలని ఆయన అన్నారు.

## పితృదేవతలకు ఆత్మ సంతృప్తికై పిండ ప్రధానం

### రుద్రపాద పరిరక్షణ సేవా సమితి అధ్యక్షులు సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో ఏర్పాటు..



**వల్లూరు మేజర్‌న్యూస్ :** పితృదేవతల ఆత్మ సంతృప్తికై సామూహిక ఉచిత పిండ ప్రధాన కార్యక్రమాన్ని రుద్రపాదం పుష్పగిరి పుణ్యక్షేత్రంలో శనివారం నిర్వహించారు రుద్రపాద సేవా సమితి అధ్యక్షులు కాశీభట్ల సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో పితృదేవతల ఆత్మసంతృప్తి స్వర్గలోక మోక్ష ప్రాప్తి కొరకై పితృ పిండా ప్రధాన కార్యక్రమాలు జరిగాయి పరమపదించిన తల్లిదండ్రులకే కాకుండా బంధువులు శ్రేయోభిలాషులకు మిత్రులు గురువులు ఇతరులకు పెద్ద ఎత్తున పిండ ప్రధాన కార్యక్రమాన్ని ఇక్కడ చేశారు రుద్ర పాదం పై పిండ ప్రధానం చేసిన వారు ఈనెల 25న కమలాపురం మండలంలోని రామాపురం లో వెలిసిన మోక్ష నారాయణ స్వామి ఆలయం ఉత్తర ద్వార దర్శనం అనంతరం పితృదేవతల మోక్ష ప్రాప్తి కోసం అర్చన సేవ చేయించుకోవాలని తెలిపారు పిండ ప్రధానం చేసేందుకు వచ్చిన వారికి సాయినాథ్ శర్మ ఆధ్వర్యంలో భోజన ఏర్పాట్లు కూడా చేశారు..



## సూర్య పాఠకులకు విజ్ఞప్తి

సూర్య పత్రికకు ప్రజలే మార్గదర్శకులు. నేటి దినపత్రిక సూర్యలో ప్రచురితమయ్యే కథనాలు, వార్తలు మీకు నచ్చిన, నచ్చని అంశాలను ఎప్పటికప్పుడు మా దృష్టికి తీసుకువస్తే మేము వార్తలను మరింత ఆసక్తికరంగా తీర్చిదిద్దడానికి వీలవుతుంది.

9885404140 ఫోన్ నెంబర్‌కు ప్రతి రోజూ ఉదయం 10 నుంచి సాయంత్రం 5 గంటల మధ్య మీ అభిప్రాయాలు తెలియజేయవచ్చు. మీరు చెప్పేది క్లుప్తంగా సూటిగా పద్ధతిగా వుండాలి. ఇప్పటికే చాలా మంది పంపుతున్న విమర్శలు, సూచనలు మాకు బాగా ఉపయోగప డుతున్నాయి. వారందరికీ కృతజ్ఞతలు.

అభిప్రాయాలు పంపదలిస్తే...

**ప్రజా స్పందన, నేటి దినపత్రిక సూర్య**

వైఎస్ఆర్ కడప, అన్నమయ్య జిల్లాలు
8074010854,9885404140
చిత్తూరు, తిరుపతి జిల్లాలు
7672042522
ఈ నెంబర్లకు సంప్రదించండి

## ఆటో డ్రైవర్లకు ఈ-చలనాలు రద్దు చేయాలి



**కురబలకోట,మేజర్ న్యూస్ :** రాష్ట్రవ్యాప్తంగా ఆటో కార్మికులకు ఇబ్బంది కలిగించే పోలీసు ఈ-చలానాలు రద్దు చేసి ఆటో డ్రైవర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం కురబలకోట మండలం అంగళ్లులో ఆటో డ్రైవర్స్ అండ్ వర్కర్స్ యూనియన్ సమావేశం జరిగింది.ఈ సమావేశానికి అతిథిగా ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి సాంబశివ, ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియోజకవర్గ అధ్యక్షులు ఎస్.సలీం బాషాలు హాజరయ్యారు.ఈ సందర్భంగా సాంబశివ మాట్లాడుతూ ఆటో కార్మికుల న్యాయ మైన సమస్యలు పరిష్కరించి వారిని ఆదుకోవాలని కోరుతూ చేపడతామన్న ఆందోళనలను రాష్ట్ర ప్రభుత్వం పోలీసుల చేత ఉద్యమాలపై ఉక్కు పాదం మోపడం సరికాదన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ఆటో అండ్ మోటార్ వాహన డ్రైవర్లకు పిఎఫ్,ఈఎస్ఐ పెన్షనుతో కూడిన సంక్షేమ బోర్డు చేయాలని భారీగా పెనాల్టీలు పెంచే జీవో నెంబర్ 21,31 రద్దు చేయాలని ఆటో మోటార్ వాహనాలపై ఉన్న పెండి ంగ్ లో ఉన్న పోలీస్ ఈ చలనాలు రద్దు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఆటో డ్రైవర్లకు వాహనమిత్ర పేరుతో సంవత్సరానికి రూ.10 వేలు ఇస్తూ మరో వైపు ఇన్సూరెన్స్,ఎఫ్.సి పోలీసు ఈ చలానాలు పేరుతో ట్యాక్స్ పేరుతో ఆటో డ్రైవర్ల నుంచి విపరీతంగా ధరలు పెంచి దోపిడీ చేస్తున్నదని రాష్ట్ర ప్రభుత్వం ఆటో డ్రైవర్ల పట్ల దుర్మార్గంగా వ్యవహరిస్తున్నదని ఆరోపిం చారు.అనంతరం ఏఐటీయూసీ తంబళ్ళపల్లి నియో జకవర్గ అధ్యక్షుడు సలీం బాషా ఆటో నడుపుతున్న ప్రతి ఆటో డ్రైవర్ కు వాహనమిత్ర పథకం వర్తించే విధంగాచూడాలని, ఆటోలునిలుపుకోవడానికి పార్కి ంగ్ స్థలాలు కేటాయించాలని ఏపీ ఆటో డ్రైవర్స్ వర్కర్స్‌ఫెడరేషన్ ఏఐటీయూసీ రాష్ట్ర సమితి పిలుపు మేరకుఈనెల18నమదనపల్లి సబ్ కలెక్టర్ కార్యాల యం వద్ద జరిగే ఆందోళనలో ఆటో వర్కర్స్ పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఆటో వర్కర్స్ యూనియన్ నాయ కులు లోకనాథ,మక్బూల్ సాహెబ్, సయ్యద్ భాషా, ఖాదర్ వలీ,బావాజీ, మౌలాలి, శేఖర్, మనోహర్, గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# పిఎఫ్, ఏపీజిఎల్ఐ రుణాలు ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టంగా తెలపండి



**ఏపీటీఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు శ్యాంసుందర్ రెడ్డి**

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగ ఉపాధ్యాయల ప్రావిడెంట్ ఫండ్ ,ఎపిజియల్ఐ ఋణాల కోసం ధరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు డబ్బులను ఎప్పుడు చెల్లిస్తారో స్పష్టం చేయాలని ఎపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఎ. శ్యాంసుందర్ రెడ్డి ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. శనివారం ఎపిటియఫ్ పోరుమావిళ్ళ జోన్ విస్తృత కార్యవర్గసమావేశము పోరుమావిళ్ళ జోన్ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు భాస్కర్ రెడ్డి అధ్యక్షతన జరిగినది. ఈ సమావేశానికి ముఖ్య అతిధిగా హాజరైన ఎపిటిఎఫ్ రాష్టఉపాధ్యక్షుడు ఎ.శ్యామ్ సుందర్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రిగా బాధ్యతలు చేపట్టి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయినను ఉద్యోగ ఉపాధ్యాయ సమస్యల పరిష్కారంలో రాష్ట ప్రభుత్వం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. పియఫ్ ,ఎపిజీయల్ఐ ఋణాల కొరకు దరఖాస్తు చేసుకున్న ఉపాధ్యాయులకు ఋణాలు చెల్లించడానికి నెలల తరబడి జాప్యం చేస్తున్నారని, ఎప్పుడు చెల్లిస్తారో అర్థం కాని పరిస్థితి వచ్చిందన్నారు. రాష్టంలోని 3 లక్షల మంది సిపియస్ ఉద్యోగులకు పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరిస్తానని హామినిచ్చి అధికారంలోకి వచ్చిన తరువాత జిపియస్ అనే కొత్త పెన్షన్ విధానాన్ని తీసుకురావడం సిపియస్ ఉద్యోగులను మోసగించడమేనన్నారు.జిపియస్ వల్ల ఉద్యోగులకు ఎలాంటి ప్రయోజనం లేద న్నారు. జిపియస్‌ను రాష్టంలోని ఉద్యోగులందరూ వ్యతిరేకిస్తున్నాం న్నారు. 2023 జులై నుంచి మధ్యంతర బృతిని ప్రకటించాలని, పెండింగ్‌లో వున్న మూడు విడతల డిఎలను ప్రకటించాలన్నారు.11 వ పిఆర్సీ బకాయిలను వాయి దాల పద్దతిలో కాకుండా ఏక మొత్తంగా చెల్లించాలన్నారు. ప్రాధమిక పాఠశాల వ్యవస్థను నిర్వీర్యంచేసిన జిఒ117నురద్దు చేయాల న్నారు. విధ్యాశాఖ ముఖ్య కార్యదర్శి పాఠశాల తనిఖీల పేరుతో ఉపాధ్యాయులను భయ భ్రాంతులకు గురిచేస్తున్నారనిఆయనవైఖరి తీరును మార్చుకోవాల న్నారు. 1998, 2008 యంటియస్ ఉపాధ్యాయు లకు రెగ్యులర్ నియామకపు ఉత్తర్వులు ఇవ్వాలని వారికి పదవీవిరమణ వయస్సును 62 సంవత్సరా లకు పెంచాలన్నారు.ఎయిడెడ్ ఉపాధ్యాయులకు హెల్త్ కార్డులను మంజూరు చేయాలన్నారు. సమస్యల పరిష్కారానికి ఎన్ని ఆందోళనలు చేపట్టినా ప్రభుత్వంలో స్పందనలేదన్నారు. ఈ సమావేశంలోరాష్టకౌన్సిలర్లు శ్రీనివాసరెడ్డి, సురేంద్ర నాధరెడ్డి, జిల్లాకార్యదర్సులు రామ్ భూపాల్ రెడ్డీ, సి.కె.శ్రీనివాసరెడ్డి, రామచంద్రారెడ్డీ, వారణాశి రవి, పోరుమావిళ్ళ మండల శాఖ అధ్యక్ష ,కార్యదర్సులు అబ్దుల్‌సత్తార్,వెంకటరామిరెడ్డి,కలసపాడు మండల శాఖ అధ్యక్ష,కార్యదర్సులు బాలజ్యో జి.ప్రభా కర్ రెడ్డి,కాశినాయన మండ అధ్యక్షుడు, కార్య దర్సులు వెంకటరామిరెడ్డి, చంధ్ర శేఖర్ ,బి.మఠం మండల అధ్యక్ష,కార్య దర్సులు బాబు,గురయ్య జిల్లా కౌన్సిలర్లురంగయ్య, శ్రీనివా సులురెడ్డి, రామ చంద్రారెడ్డి ,బాబు ,శ్రీనివాసులు జిల్లాకౌన్సిలర్లు ప్రసాదు, గురయ్య, ఆదిశేషారెడ్డి, రామమోహన్ రెడ్డి, బాలయ్య, రామక్రిష్ణ, వెంకట సుబ్బారెడ్డి లతో పాటునాలుగు మండలాలఉపాధ్యాయులు పాల్గొన్నారు.

# దసరా సెలవుల్లో తరగతులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల గుర్తింపు రద్దు చేయాలి

**పోరుమామిళ్ల మేజర్‌న్యూస్ :** అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ (ఏబీవీపీ)పోరుమామిళ్ల శాఖ ఆధ్వర్యంలో స్థానిక ఏబీవీపీ కార్యాలయంలో విలేకరుల సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఏబీవీపీ కడప జిల్లా కన్వీనర్ అభిలాష్ మాట్లాడుతూ ఏపీ లోని స్కూళ్లకు అక్టోబర్ 14 నుంచి 24వ తేదీ వరకు దసరా సెలవులు ప్రభుత్వం ప్రకటించినప్పటికీ కడప జిల్లా పోరుమామిళ్ల లోని ప్రైవేట్,కార్పొరేట్ పాఠశాలలు తరగతులు నిర్వహించడం సిగ్గుచేటని ఆరోపించారు.విద్యార్థి పరిషత్ నాయకులు ప్రైవేట్ కార్పొరేట్ స్కూల్స్ దగ్గరికి వెళ్ళగా యాజమాన్యం వారు మాట్లాడుతూ మమ్మల్ని ఎవరు అడిగేది మేము విద్యాశాఖ



అధికారులకు ముడుపులు చెల్లిస్తున్నాము అని నిమ్మకు నీరక్కనట్లుగా సమాధానం ఇస్తున్నారని వాపోయారు.మేము స్థానిక ఎంఈఓ ను ఫోన్ ద్వారా సంప్రదించగా ఆయన నిర్లక్ష్యంగా సమాధానం ఇస్తూ మాకు జిల్లా విద్యాశాఖ అధికారి క్లాసులు నిర్వహించుకోమని చెప్పారని సమాధానం ఇచ్చారని అభిలాష్ తెలిపారు.విద్యాశాఖ అధికారుల నిర్లక్ష్యం ముడుపులకు తలొగ్గడం కారణంగా ప్రైవేటు కార్పొరేటర్ పాఠశాలలు దసరా సెలవు దినాల్లో యదేచ్ఛగా తరగతులు నిర్వహిస్తున్నారని అన్నారు.ఒత్తిడి లేని విద్య అందించాలని ప్రభుత్వం హెచ్చరిస్తున్నప్రైవేట్‌కార్పొరేట్ పాఠశాలల యాజమాన్యాలు ఎందుకు పాటించడం లేదని హెచ్చరించారు.విద్యాశాఖ అధికారులు ఇప్పటికైనా కళ్ళు తెరిచి దసరా సెలవు దినాల్లో క్లాసులు నిర్వహిస్తున్న ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకొని వాటిగుర్తింపునురద్దుచేయాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలోమండలవిద్యాశాఖ అధికారి దిష్టిబొమ్మ నుఎం.ఆర్.ఓకార్యాలయంముందు దగ్ధం చేస్తామని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో చంద్ర, రమణ, నందు,కార్తీక్, హరీష్ తదితరులు పాల్గొన్నారు.



# 91వ రోజుకు చేరిన భాగవత సప్తాహం

**లింగాల మేజర్‌న్యూస్ :** వైయస్సార్ జిల్లా పులివెందుల నియోజకవర్గం లింగాల మండలం వెలిగండ్ల సమీపంలోని దేవర కోనలో చేపట్టిన భాగవత సప్తాహం శనివారం నాటికి 91వ రోజుకు చేరింది. చాతుర్మాస దీక్షలు కార్యక్రమంలో భాగంగా అనంతపురం దత్త మునీంద్ర స్వామి ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు. వచ్చేనెల 27వ తేదీ కార్తీక పౌర్ణమి రోజున దీక్షలు ముగుస్తాయని మునీంద్ర స్వామి ఈ సందర్భంగా తెలిపారు.

# రాష్ట్ర నీటిపారుదల ప్రాజెక్టులపై ఈనెల 18న రాష్ట్ర సదస్సును జయప్రదం చేయండి

**మైదుకూరు మేజర్‌న్యూస్ :** కృష్ణాజలాల పునర్ పంపిణీ పై కేంద్ర ప్రభుత్వం నోటిఫికేషన్, ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తు, సీమ ప్రాజెక్టులపై చర్చ అనే అంశంపై అక్టోబర్ 18న రాష్ట్ర సదస్సు కడపలోని వైయస్సార్ ఆడిటోరియం నందు జరుగును. ఈ సదస్సుకు సంబంధించిన గోడపత్రాలను స్థానిక ఆకుల కాంప్లెక్స్ నందు విడుదల చేశారు. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు మైదుకూరు నిర్మాణ బాధ్యులు ఎల్ నాగ సుబ్బారెడ్డి గారు మాట్లాడుతూ బ్రిజర్ కుమార్ ట్రిబునల్‌అవార్డుపైఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము అభ్యంతరము తెలియజేసి సుప్రీంకోర్టు నందు వ్యాజ్యం వేసిన విషయం తెలిసినదే, కృష్ణానది జలాలు నాలుగు రాష్ట్రాల మధ్య విభజన చేయవలసి ఉండగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ఎన్నికలు జరుగుతున్న నేపథ్యంలో ఆగమేఘాలమీద ఆంధ్ర, తెలంగాణ రాష్ట్రాల మధ్య కృష్ణా జలాలను పునః పంపిణీ చేసుకోవాలని సాక్షాత్తు ప్రధాన మంత్రి చెప్పడం అనేది కేవలం రాజకీయ లబ్ధి కోసం



మాత్రమే అనేది స్పష్టమవుతున్నది. గతంలో కర్ణాటక ఎన్నికల సందర్భంగా ఇదే మాదిరి ప్రాజెక్టును జాతీయ ప్రాజెక్టుగా ప్రకటించి అక్కడ ఎన్నికల లబ్ధి కోసం సాక్షాత్తు ప్రధానమంత్రి ఇదే వైఖరి అవలంబించాడు. కేంద్ర ప్రభుత్వం ఈ విధమైన వైఖరి తీసుకొని ప్రకటనల మీద ప్రకటనలు చేస్తూ ఉంటే రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి నిమ్మకు నీరెత్తినట్లు ఉండడం రాష్ట్ర ప్రయోజనాలను తాకట్టు పెట్టడం అవుతుంది. కావున వెంటనే జగన్మోహన్ రెడ్డి అఖిలపక్ష సమావేశం ఏర్పాటు చేసి రాష్ట్ర ప్రయోజనాల కోసం ఉమ్మడి పోరాటం చేయాలని వారు డిమాండ్ చేశారు. రాష్ట్ర ప్రయోజనాలను కాపాడుకునేందుకు అఖిలపక్ష పార్టీలు 18వ తేదీన రాష్ట్రవ్యాప్త సదస్సును కడపలో నిర్వహిస్తున్నారు. కావున ఈ సదస్సుకు సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కే. రామకృష్ణ, టిడిపి రాష్ట్ర పొలిట్ బ్యూరో సభ్యుడు సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ ఎం. తులసి రెడ్డి, సిపిఎం కేంద్ర కమిటీ సభ్యులు ఎం గఫూర్ సీపీఐ రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు జి. ఓబులేసు తదితరులు హాజరవుతున్నారు.కావునఈ సదస్సుకు నియోజకవర్గంలోని సిపిఐ శ్రేణులు, రైతు సంఘం నాయకులు, రైతులు ప్రజాసంఘాల నాయకులు నీటి పారుదల నిపుణులు, ప్రజలు విరివిగా పాల్గొని ఈ సదస్సును జయప్రదం చేయాలని వారు అన్నారు. సిపిఐ నాయకులు పి. శ్రీరాములు, ఏ.వి. శివరామ్, ఎస్. షావలి, బి. పీరయ్య, బి.వి. శ్రీనివాసులు, చిలుంగారి పెద్దపుల్లయ్య, సురేష్ పాల్గొన్నారు.

# శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ



**మైదుకూరు మేజర్‌న్యూస్ :** ఏపీ కుటుంబ సభ్యుల సహకారంతో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదాన వితరణ మైదుకూరులోని శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకటశివ సుజాత దంపతుల యొక్క పిల్లల జన్మదిన సందర్భంగా ఏపీ యాజ్ఞిక రాణి మరియు ఏపీ బాలాజీ జన్మదినం సందర్భంగా కుటుంబ సభ్యుల సహాయ సహకారముతో శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో వృద్ధులకు యాచకులకు నిరాశ్రయులకు దాదాపు 100 మందికి మధ్యాహ్నం భోజనం పంపిణీ జరిగింది. ఈ సందర్భంగా శ్రీ వెంకటేశ్వర చారిటబుల్ ట్రస్ట్ చైర్మన్ ఏపీ వెంకట శివ మాట్లాడుతూ ఎంతో మంది పేదలకు కంటిచూపు ఉచిత వైద్యంతో పలు పల్లె ప్రాంతాలలో మెడికల్ క్యాంపు ఏర్పాటు చేయడం జరిగిందని ఇలాగే సంస్థ నుండి రాబోయే రోజుల్లో అనేక కార్యక్రమాల ద్వారా ముందుకు వెళ్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో వ్యవస్థాపకుడు ఏపీశివయూనస్, సునీల్,మనీ,కిరణ్,రవి బాబు, శ్రీను పాల్గొన్నారు.

## దసరా ఉత్సవాలకు డీఎల్ రవీంద్రారెడ్డిని ఆహ్వానించిన సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా



**మైదుకూరు మేజర్ న్యూస్ :** మైదుకూరులో అంగరంగ వైభవంగా అమ్మవారి శాలలోజరగనున్నదసరా ఉత్సవాలు ,దేవి శరన్నవరాత్రి ఉత్సవ వేడుకలకు కుమాజీమంత్రి.డాక్టర్ డీ ఎల్ రవీంద్రారెడ్డిని కలిసి ఆహ్వాని ంచిన అర్య వైశ్య సభ అధ్యక్షులు సురిశెట్టి శివ వెంకట ప్రసాద్ గుప్తా, ఉపాధ్యక్షులు యలవలి,హరికిషన్‌దొంతువెంకటసుబ్బయ్య సెక్రెటరీ దరీశా వారహాలుగారి సునీల్ కుమార్,కోశాదికారి ఏలిసెట్టి వెంకట గురు ప్రసాద్ పాల్గొన్నారు.

# గుడిపాడులో జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు ను సద్వినియం చేసుకోండి : డాక్టర్ సమీరా

**దువ్వూరు, మేజర్‌న్యూస్ :** మండల పరిధిలోని గుడిపాడు గ్రామంలో రేపు సోమవారము జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు మండల ప్రాథమిక వైద్యాధికారిణి సమీరా పేర్కొన్నారు. శనివారము స్థానిక ప్రాథమిక ఆరోగ్యకేంద్రంనందుడాక్టర్ సమీరా మాట్లాడుతూ రేపు సోమవారం ఉదయం తొమ్మిది గంటలకు గుడిపాడు గ్రామంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందుఉదయం9గంటలనుంచి సాయంత్రం 5 గంటల వరకు జగనన్న ఆరోగ్య సురక్ష క్యాంపు జరుగునని డాక్టర్ తెలిపారు. ఈ క్యాంపుకు కడప రిమ్స్ హాస్పిటల్ నుంచి జనరల్ సర్జరీ జనరల్ మెడిసిన్ స్పెషలిస్ట్ డాక్టర్లుహాజరవుతారనిడాక్టర్‌సమీరాతెలిపారు. కావున గుడిపాడు సచివాలయ పరిధిలోని గ్రామాలప్రజలుఈ క్యాంపును సద్వినియం చేసుకోవాలని ఆమె సూచించారు

# పలువురికి పదవులపై ఉపాధ్యక్షుడు హర్షం



**యర్రగుంట్ల మేజర్‌న్యూస్ :** జిల్లాలో పలువురికి కాంగ్రెస్ పార్టీ లోని నాయకులకు రాష్ట్రస్థాయి పదవులు కేటాయించడంతో కాంగ్రెస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షుడు సుబ్రహ్మణ్య శర్మ హర్షం వ్యక్తం చేశారు. శనివారం ఆయన నివాసంలో విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ రాష్ట్ర ఉపాధ్యక్షులుగా బద్వేల్ కు చెందిన ప్రభాకర్, కడపకు చెందిన నజీర్ అహ్మద్, బండి జకరయ్య, జిల్లా అధ్యక్షునిగా శ్రీరాములు, రాష్ట్ర ప్రధాన కార్యదర్శిగా సత్తార్ నియమించడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర మీడియా చైర్మన్ తులసి రెడ్డి నాయకత్వంలో పార్టీ అభివృద్ధి పదంలో సమిష్టి కృషి చేస్తామని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో గొర్రె ఓబయ్య,జయరామిరెడ్డి, ఖాదర్ బాషా, జానకి రామకృష్ణ, గోపాల్, తదితరులు పాల్గొన్నారు.